ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 09, నవంబర్ 2022 16 పేజీలు

# ఆకాశంలో అద్భుతం...!

## కనువిందు చేసిన పాక్షిక చంద్ర గ్రహణం..!!



**ఖమ్మం కల్చరల్, నవంబర్ 8, ప్రభాతవార్త :** ఆకాశంలో అద్భుతం ఆవిష్కృతమైంది. చంద్రుడు ఎరుపెక్కాడు. తెలుగు రాష్ట్రాల్లో చంద్రగ్రహణం పాక్షికంగా కనువిందు చేసింది. తూర్పు ప్రాంతాల్లో సంపూర్ణ చంద్రగ్రహణం కనిపించగా, మన దగ్గర మాత్రం పాక్షిక గ్రహణమే కనిపించింది.

2లో...



# రవాణా శాఖలో ఏజెంట్ల హల్‌చల్

- ఏజెంట్లకు అండగా బాస్...
- మహిళా అధికారిణికి ఏజెంట్ల వేధింపులు
- సర్దుకునే వరకు సప్పుడు చేయకండి.!
- ఏజెంట్ల కనుసన్నల్లోనే కార్యాలయ నిర్వహణ
- ఏసీబీ తనిఖీలు చేస్తే బయటపడనున్న నిజాలు
- ప్రభుత్వ ఖజానాకు రూ. కోట్లలో గండి..

**కొత్తగూడెం, ప్రభాతవార్త:** "ఆడికి పోయినా రూపాయి పావలే.. ఈడికి పోయినా రూపాయి పావలే..." అన్న చందంగా మారింది జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో పరిస్థితి. ఎందుకంటే అధికారుల వద్దకు వెళ్లినా అంతే ఖర్చు




2లో..



# రేపు టిబిజికెఎస్ వర్కింగ్ కమిటీ సమావేశం

- ఎఐటియుసి-సిఐటియు పొత్తులపై చర్చలు
- కీలకమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం

**సింగరేణి, ప్రభాతవార్త:** సింగరేణి కార్పొరేట్ ఏరియా కొత్తగూడెంలో ఈ నెల 10వ తేదీ శుక్రవారం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికెఎస్) వర్కింగ్ కమిటీ సమావేశం జరుగనుంది. కొత్తగూడెం బస్‌స్టాండ్ సమీపంలోని (కెసిఓఎ) కొత్తగూడెం క్లబ్‌లో ఉదయం 10 గంటలకు ఈ సమావేశం జరుగుతుంది. యూనియన్ అధ్యక్షులు బి.వెంకట్రావ్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, కేంద్ర వర్కింగ్ కమిటీ సభ్యులు దాదాపు వంద మంది ముఖ్య కార్యకర్తలచే ఈ కమిటీ ఉంటుంది. అలాగే ఈ కమిటీలో సింగరేణి విస్తరించి ఉన్న పద కొండు డివిజన్ల నుంచి ఇందులో సభ్యులు ఉంటారు. ఈ సమావేశం ముఖ్యమైన అంశాలను చర్చిస్తుంది.

2 లో..






# బెల్లం అమ్మకాలపై ఆబ్కారీ నియంత్రణ అనివార్యం

- వ్యవసాయోత్పత్తులైనా...,
- మత్తుపానీయానికి ముడి పదార్థమే



తెలంగాణా హైకోర్టు సంచలన తీర్పు

8 లో..



16లో...

# ధాన్యం కొనరు.. ఎమ్మెల్యేలను కొంటారు

- ధాన్య బాండాగారంగా తెలంగాణ
- కొనుగోళ్లకు పకడ్బందీ చర్యలు
- మిల్లర్లతో రైతులకు ఇబ్బందులు వద్దు
- ఉమ్మడి జిల్లాలో 380 కేంద్రాలు

రవాణా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

# పాక్షిక చంద్రగ్రహణం సందర్భంగా రామాలయం తలుపులు మూసివేత



16లో...

# సీఎం కేసీఆర్‌ను దేశం కోరుకుంటుంది

- -మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- -మంత్రి కేటీఆర్‌కు అభినందన

**ప్రభాతవార్త, ఖమ్మం**

సీఎం కేసీఆర్‌ను దేశం కోరుకుంటుందని టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మునుగోడులో టీఆర్‌ఎస్ పార్టీ విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం టీఆర్‌ఎస్ పార్టీ కార్య నిర్వహక అధ్యక్షుడు, మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామరావును కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. ప్రతిష్టాత్మకంగా జరిగిన మునుగోడు ఉప ఎన్నికపై దేశం యావత్తు దృష్టి సారించిందని,



2లో...

# 'రవాణా'లో ఏజెంట్ల హల్‌చల్...

(మొదటి పేజీ తరువాయి..)

అవుద్ది... ప్రైవేట్ ఏజెంట్లను ఆశ్రయించినా అంతే ఖర్చు అవుతుందని అందరికీ తెలిసిందే. ఇంకా ప్రైవేట్ ఏజెంట్లను కలిస్తేనే త్వరగా పనులు అవుతాయని కార్యాలయ అధికారులే చెప్పకనే చెప్తున్నారు. ఈ విషయం తెలిసిన వారు అందరూ... అందరిలో కొందరు తమ పనులు త్వరగా పూర్తి కావాలని... ఆలస్యం అవొద్దంటూ ప్రైవేట్‌ఏజెంట్లను ఆశ్రయిస్తున్నారు. వారు అడిగిన దానికంటే ఓ 500 రూపాయలు ఎక్కువనే ఇచ్చుకొని తమ పనులు వేగవంతంగా చేయించుకుంటున్నారు. అయితే నేరుగా మనం కార్యాలయానికి వెళ్తే మాత్రం ఆ పత్రాలు ఉన్నాయా... ఈ పత్రాలు ఉన్నాయా.. మీరు బండి ఎప్పు కొన్నారు... ఎక్కడ ఏంటి... ఏ మోడల్... ఇలా అన్ని రకాలుగా ప్రశ్నలు వేసి మనల్ని ఇబ్బందులకు గురి చేస్తారు. కానీ అదే ఏజెంట్ల ద్వారా వెళ్తే మాత్రం మనల్ని మందలించే వారే ఉండరు. అంతా ఆ ఏజెంట్ సారే చూసుకుంటారు. వెంటనే మన ఫైల్ బాస్ టేబుల్‌పైకి వెళ్లిపోతుంది. మనం కేవలం వెళ్లి వారికి కనపడాలి అంతే... ఏంటి ఇదంతా నిజమేనా అని ఆలోచిస్తున్నారా... అసలు జరిగే సీన్ ఇదేనండి... రవాణాశాఖ కార్యాలయంలో ప్రతీ రోజూ అక్కడ పనిచేసే సిబ్బంది కంటే కార్యాలయంలో ఫైళ్లు పట్టుకొని తిరిగే ఏజెంట్లే ఎక్కువ మంది ఉంటారంటే నమ్మక తప్పదు. అయితే తమకే ఎక్కువ ప్రాధాన్యత ఉంది... తమనే ఎక్కువగా పిలుస్తున్నారు.. తామేమీ తక్కువ కాదన్నట్లుగా ప్రైవేట్ ఏజెంట్లు విర్రవీగుతున్నారు. అయినా జిల్లా బాస్ మన కంట్రోల్‌లోనే ఉన్నాడు కదా... మనం ప్రతీ నెలా మామూలు ఇస్తూనే ఉన్నాంగా .. అయినా మనల్ని ఎవడు అడ్డుకుంటాడు అన్నట్లు వారి తీరులో మార్పువచ్చేసింది. ఏకంగా ఇప్పుడు కార్యాలయాల్లోనే అడ్డాలు ఏర్పాటు చేసుకొని అధికారుల పక్కనే అనధికారికంగా తమ సీటును ఏర్పాటు చేసుకునేందుకు కూడా ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. కొంత మంది ఏజెంట్లు మాత్రం తమ మాట వినని అధికారులు, మహిళా అధికారిని సైతం బెదిరిస్తున్నారు. అన్ని రకాలుగా వేదింపులకు గురి చేస్తున్నారు. జిల్లా బాస్ తమకు బాగా తెలుసని, ఈ ఫైళ్లపై మీ సంతకాలు ఎందుకు చేయడం లేదు... తాము చెప్పినట్లు ఎందుకు వినడం లేదంటూ వారు ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలుస్తోంది. అన్ని సర్దుకునే వరకు సప్పుడు చేయకండి అంటూ చెప్పకనే చెప్తున్నారు. అసలు ఏజెంట్ల కనుసన్నల్లోనే కార్యాలయ నిర్వహణ జరుగుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. దీంతో ప్రభుత్వ ఖజానాకు కోట్లలో గండి కొడుతున్నారు. ఏసీబీ తనిఖీలు చేస్తే అసలు వాస్తవాలు బయటపడే అవకాశం ఉందని పలువురు చెప్తున్నారు.

**– మహిళా అధికారిణికి ఏజెంట్ల వేదింపులు**

జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో ప్రైవేట్ ఏజెంట్ల ఆగడాలు మరీ మితిమీరి పోతున్నాయి. ఏకంగా దర్జాగా కార్యాలయంలోకి వచ్చేసి మరీ తమ పనులు చేయించుకుంటున్నారు. అసలు అవినీతి అక్రమాలకు అడ్డాగా రవాణాశాఖ కార్యాలయం తయారైందనే చెప్పాలి. అయితే ఎవరైనా తమ పనులకు అడ్డు పడితే ఆ అధికారిని కానీ, సిబ్బందిని కానీ ఏజెంట్లు వేదింపులకు గురి చేస్తున్నారని కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది వాపోతున్నారు. 'ఊరుకున్నంత ఉత్తమం లేదు... బోడిగుండంత సుఖం లేదు" అన్న సామెత ప్రకారం తమ సమస్యను ఎవరికి చెప్పుకోవాలో తెలియక గమ్మున ఉంటున్నామంటూ వారు చెప్తున్నారు. అసలు తమను ఏజెంట్లు బెదిరించడం ఏంటి... ఏజెంట్లు చెప్పినట్లుగా తాము చేయడం ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు. మహిళా అధికారిని ఏజెంట్లు వేదింపులకు గురి చేస్తున్న విషయం జిల్లా బాస్‌కు తెలిసినా ఆయన కూడా తనకేమీ తెలియనట్లుగానే ఊరుకుంటున్నారు. అయినా వారు అడిగినట్లు సంతకాలు చేసి ఫైళ్లను పంపించండి... మీకెందుకు ఈ లొల్లి... మీ పని మీరు చేసుకోండి... అప్పుడు మీ జోలికి ఎవరూ రారు అంటూ జిల్లా బాస్ కూడా మౌఖికంగా చెప్పడంతో ఇక చేసేదేమీ లేక మహిళా అధికారిణి, సిబ్బంది అందరూ వారు చెప్పినట్లుగానే వింటున్నట్లు అర్థమవుతోంది. "కలకాలపు దొంగ ఒకనాడు దొరుకును" అన్నట్లుగా ఏదో ఒక రోజు వీరి బండారం బయట పడుతుందని... అప్పుడు తామంతా నోరు విప్పుతామంటూ వారు వేచిచూస్తున్నట్లు తెలుస్తోంది.

**– మద్యం మత్తులో హల్‌చల్ చేస్తున్న ప్రైవేట్ ఏజెంట్లు**

ప్రభుత్వం రవాణాశాఖలో ఏజెంట్ వ్యవస్థను రద్దు చేసినా కొంతమంది ప్రైవేట్ ఏజెంట్లు మాత్రం అక్రమ



సంపాదన వైపు అడుగులు వేస్తున్నారు. అయితే రవాణాశాఖ జిల్లా అధికారితో పాటు కార్యాలయంలో పనిచేసే సిబ్బంది అండదండలతో ఏజెంట్లు మళ్లీ రంగప్రవేశం చేస్తున్నారు. కొత్తగా వాహనాలు కొనుగోలు చేసిన వారికి సంబంధించిన పత్రాలు ఇప్పిస్తామంటూ, ఫ్యాన్సీ నంబర్లు ఉండే నంబర్‌ప్లేట్లు ఇప్పిస్తామంటూ వారి వద్ద నుంచి డబ్బులు వసూలు చేసి అందులో కొంచెం కార్యాలయంలో సిబ్బందికి ఇచ్చి వారు చెప్పినట్లుగా పనులు చేయించుకుంటున్నారు. కేవలం ఇద్దరు ఏజెంట్లు మాత్రమే ఈ దందాకు పాల్పడుతున్నారు. అయితే వీరు దర్జాగా కార్యాలయానికి మద్యం సేవించి వచ్చి సిబ్బందిపై దురుసగా ప్రవర్తిస్తున్నారని, మహిళా అధికారి, సిబ్బందితో దుర్భాషలాడుతూ వారిని దూషిస్తున్నారని కార్యాలయంలో పనిచేసే సిబ్బంది వాపోతున్నారు. అయితే ఈ ఇద్దరు ఏజెంట్లు లక్షల్లో అధికారులకు వసూలు చేసి ఇస్తున్నట్లు తెలుస్తోంది. అందుకోసమే దర్జాగా ఇలా హల్‌చల్ చేస్తున్నారని పలువురు చెప్తున్నారు.

**– ఏజెంట్ల కనుసన్నల్లోనే కార్యాలయ నిర్వహణ**

'దే ఆర్ ది రూలర్స్'.. అన్న పదాన్ని సార్థకం చేస్తున్నారు ప్రైవేట్ ఏజెంట్లు... ఎందుకంటే వారు నెలనెలా జిల్లా అధికారులకు లక్షల్లో లంచాలు ఇస్తూ... అదే స్థాయిలో వారు బండి కాగితాలు చేయించేందుకు డబ్బులు వసూలు చేయడం... ఇక జిల్లా బాస్ అండదండలు పుష్కలంగా ఉండటంతో తమకు ఎవరూ అడ్డు చెప్పరనే ధైర్యంతో జిల్లా రవాణాశాఖ కార్యాలయాన్ని తమ కనుసన్నల్లో నడిపిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అధికారులు వచ్చినా.. రాకపోయినా ఏజెంట్లు కార్యాలయానికి వస్తే చాలు తమ పనులు అయిపోతాయని వాహనదారులకు నమ్మకం వచ్చేంతలా వారు ఉన్నారంటే వారి పలుకుబడి... కార్యాలయంలో వారికి ఉన్న పేరు ఇక చెప్పనక్కర్లేదు. అసలు అధికారులే ఏజెంట్లను పెంచి పోషిస్తుంటే ఇక వారికి అడ్డుచెప్పే వారు ఉండరు కదా అంటూ ఆరోపణలు వినవస్తున్నాయి. ప్రభుత్వం ద్వారా వచ్చే జీతంతో పాటు అధనంగా... అప్పనంగా లక్షల్లో డబ్బులు వస్తుంటే ఇక ఇబ్బందే ముంది... ఏజెంట్లు చెప్పినట్లు చేస్తే సరిపోతుంది కదా... అనుకుంటున్నారో ఏమో కానీ జిల్లా బాస్‌తో పాటు కార్యాలయంలో పనిచేసే కొంత మంది ఏజెంట్లకు ఫుల్‌సపోర్టు ఇస్తున్నారు. దీంతో ఏజెంట్లు చెప్పిన వారి పనులు త్వరితగతిన పూర్తవుతున్నాయి. అయితే అసలు ఏజెంట్లు, అధికారుల మధ్య ఎలాంటి డీలింగ్ ఉందో కానీ ఏజెంట్లు చెప్పినట్లుగానే అధికారులు నడుచుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

**– ఏజెంట్లకు అండగా బాస్...**

'బాస్'.. ఆ పదం వింటేనే అందరికీ అర్థమైపోతుంది.. బాస్ అంటే అందరి కంటే పెద్ద... ఆయన చెప్పినట్లుగా మనం చేయాలి... ఆయనకు ఇష్టం లేని పనులు చేయకూడదు.. బాస్‌తో మనం బాగుంటే... ఆయన అండదండలు మనకుంటాయి... బాస్ వస్తున్నారంటే అందరికి టెన్షన్... ఇలా ఆ హోదాకు ఉండే గౌరవం అంతా ఇంతా కాదండోయ్... కానీ ఇక్కడ బాస్‌అంటే అర్థం మరోలా మారిపోతుంది... బాస్ అనగానే ఏజెంట్లకు వత్తాసు పలకడం... వారు ఇచ్చిన ముడుపులు తీసుకోవడం... వారు చెప్పిన ఫైల్లపై సంతకాలు చేయడం... ఫిట్‌నెస్ లేని వాహనాలను కూడా ఫిట్‌గా ఉన్నాయంటూ సర్టిఫికెట్లు ఇవ్వడం... పరిమితికి మించి ప్రయాణించే భారీ వాహనాలను ఆపి మరీ వారి వద్ద నుంచి డబ్బులు తీసుకోవడం... ఇదే ఇక్కడ బాస్ అని పలువురు ఆరోపిస్తున్నారు. జిల్లా బాస్ ఏజెంట్లకు అండగా నిలిచి ఇదంతా చేయిస్తున్నారంటూ ఈ వ్యవహారం తెలిసిన వారంతా చెప్పుకుంటున్నారు. జిల్లా కార్యాలయంలో ఇదంతా జరుగుతున్నా జిల్లా బాస్ ఎందుకు కంట్రోల్ చేయడం లేదనే అనుమానాలు ప్రజల్లో రేకెత్తుతున్నాయి. జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలు, మోసాలు, ఏజెంట్ల దౌర్జన్యాలు, వారి ఆగడాలను ఉన్నతస్థాయి అధికారులు కట్టడి చేయాలని, రవాణాశాఖలో ఉన్న వారంతా నీతి నిజాయితీగా పని చేసేలా, ప్రభుత్వ ఖజానాకు చేరాల్సిన సొమ్ము వారి జేబుల్లోకి వెళ్లకుండా ఉండేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కార్యాలయ సిబ్బంది, జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# పొదుపు చేయకపోతే నీరు.. చివరకు మిగిలేది కన్నీరు

**-తాగునీరు వృథా..పట్టించుకొని మున్సిపాలిటీ అధికారులు**

**-నీటి వనరులను పరిరక్షించే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలి**

**మణుగూరు రూరల్,నవంబర్ 08 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల పరిధిలోని సుందరయ్యనగర్, ఆదర్శనగర్, శేషగిరినగర్, గిరిజనస్టోర్ పైలట్‌కానీ రోడ్ ఏరియా, తెలంగాణ చౌరస్తా గోల్డ్ షాప్స్ రహదారి నుండి ఎక్సలెంట్ స్కూల్ వరకు తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా కోట్లు వెచ్చించి మిషన్‌భగీరథ ద్వారా ఇంటింటికి సరఫరా చేస్తున్న తాగునీరు సంబంధిత అధికారుల నిర్యక్ష్యంతో వృథాగా పోతోంది. మున్సిపల్ అధికారులు, సిబ్బంది మిషన్ భగీరథ పైపులైన్ ద్వారా అన్ని ఏరియాల్లో తాగునీరు ఏర్పాటు చేశారు. కానీ ప్రజలు పైపుల ద్వారా నీరు పట్టుకోవడంతో నీరు వృథాగా సైడ్ డ్రైనేజీలలో చేరుతోంది. అనేక ప్రాంతాల్లో ప్రజలు తాగడానికి నీరు లేక దాహంతో



అల్లాడిపోతుంటే నీటి లభ్యత ఉన్న చోట్ల ఆ నీటిని వృథా చేస్తున్నాం. వ్యర్థాలతో కలుషితం చేస్తున్నాం. నీటి కొరత, నీటి కాలుష్యం పారిశుద్ధ్యలోపాల వలన అనేక అంటు వ్యాధులు ప్రబలుతున్నాయి. మండలంలోని సంబంధిత అధికారులను, సిబ్బందిని పర్యవేక్షించే వారు లేకపోవడంతో విధులకు నామమాత్రంగా హాజరు అవుతూ.. తాగునీరు ప్రజలకు అందుతుందిలే అనుకుంటూన్నారు తప్పా.. ప్రజలు పొదుపుగా వాడుకుంటున్నారా.. లేదా అని పట్టించుకోవడం లేదు. తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే మన రాష్ట్రంలో అనేక మంది స్వచ్ఛమైన నీరు లేక దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ఇంటిపన్ను, చెత్తపన్నుకే పరిమితం కాకుండా నీటిని వృథా చేయకుండా పరిరక్షించే విధంగా ప్రజలను చైతన్య పరచాలి. ప్రతి ఒక్కరు తమ వంతు భాధ్యతగా నీరు వృధాగా పోకుండా కుళాయిలను(ట్యాప్) ఏర్పాటు చేసుకోవాలని అవగాహన కల్పించాలి, నీరులేక పోతే నీవులేవు, నేనులేను కనుక భవిష్యతరాల కన్నీటిని తుడవాలంటే నీటిని పొదుపుగా వాడుకోవాలి. మండల ప్రజలందరూ ఒక్కక్షణం ఆలోచన చేయండి.




# రేపు టిబిజికెఎస్ వర్కింగ్ కమిటీ సమావేశం

ప్రస్తుతం సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికల గురించి మాట్లాడే అవ కాశాలు ఉన్నాయి. సంఘం ఎన్నికలతోపాటు ఈ సారి జరుగబోయే ఎన్ని కలలో వామపక్ష పార్టీలకు చెందిన ఎఐటియుసి-సిఐటియు సంఘాలతో పొ త్తు పెట్టుకొని ఎన్నికలకు పోయే అవకాశాలపై చర్చిస్తారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాల దరిమిలా సింగరేణి సంస్థలో జరుగబోయే ఎన్నికలలో వామపక్ష పార్టీలు కార్మిక సంఘాలతో పొత్తు తప్పనిసరిగా ఉండే అవకాశాలు గమనించి ఈ సమావేశంలో చర్చలు జరిగే అవకాశాలు కనిపి స్తున్నాయి. సింగరేణి వ్యాప్తంగా ఉన్న టిబిజికెఎస్ ముఖ్య వంద మంది, ముఖ్యమైన కార్యకర్తలచే జరిగే ఈ సమావేశంలో పొత్తు పెట్టుకోవాల్సి వస్తే ఏఏ సంఘానికి ఎన్ని డివిజన్‌లు వారు కావాలంటున్నారు, టిబిజికెఎస్ ఏఏ యూనియన్‌కు ఎన్ని డివిజన్లు ఇవ్వగలుగుతుందని ప్రధానంగా చర్చించే అవ కాశాలు కనిపిస్తున్నాయి. ఇలాంటి ముఖ్యమైన అంశాలు చర్చించి సూచన ప్రాయంగా ఒక నిర్ణయానికి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అలాగే ఈ సమావేశంలో ఎన్నికలలో పొత్తులతోపాటు ఏ సంఘానికి ఎన్ని డివిజన్లు కేటాయించాలన్న విషయంపై అందరి అభిప్రాయాలను సేకరించి యూని యన్ ఉమ్మడి అభిప్రాయానికి వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

# ఆకాశంలో అద్భుతం...!

బ్లడ్ మూన్ అంటే చంద్రుడు ఎరుపు రంగులో కనిపించాడు. ఖమ్మం జిల్లాలో చంద్రగ్రహణాన్ని ప్రజలు ప్రత్యేకంగా వీక్షించారు. అద్భుతంగా ఉందంటూ కేరింతలు కొట్టారు. ఈ ఏడాది ఇదే చిట్టచివరి చంద్రగ్రహణం, సూర్యగ్రహణం ఏర్పడిన 15రోజుల్లోనే చంద్రగ్రహణం కనువిందు చేసింది. మళ్ళీ చంద్రగ్రహణం కనిపించేంది మూడేళ్ళ తర్వాత అంటే 2025లోనే దేశంలో 2025 సెప్టెంబర్ 7న తిరిగి సంపూర్ణ చంద్రగ్రహణం ఏర్పడ నుంది. అయితే పాక్షిక చంద్రగ్రహణం మాత్రం 2023 అక్టోబర్‌లో కనిపిస్తుందని శాస్త్రవేత్తలు వెల్లడించారు.

# సీఎం కేసీఆర్‌ను దేశం కోరుకుంటుంది

అలాంటి తరుణంలో టీఆర్ఎస్ పార్టీ విజయం సాధించడం దేశానికే గర్వకారణం అని తెలిపారు. రాబోవు రోజుల్లో దేశ రాజకీయాల్లో సీఎం కేసీఆర్ కీలకపాత్ర పోషిస్తారని పేర్కొనడంలో ఎటువంటి సందేహం లేదని ఈ సందర్భంగా పొంగులేటి ధీమా వ్యక్తం చేశారు.

# రైతులు పండించిన మొత్తం ధాన్యాన్ని ప్రభుత్వమే కొంటుంది

## ఇది రైతు సంక్షేమ ప్రభుత్వం -సీఎం కేసిఆర్ రైతు పక్షపాతి: మంత్రి దయాకర్‌రావు

*వాల్మీడి, అయ్యంగారిపల్లె పాలకుర్తి:*

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూనే అఖారు గింజను సైతం కొనే బాధ్యతను సీఎం కేసిఆర్ తీసుకున్నారని కేంద్ర ప్రభుత్వం కాదన్న చేతులేత్తేసి మోసం చేసిన రైతు పక్షపాతిగా సీఎం కేసిఆర్ రైతుల సంక్షేమం కోసం నిలబడ్డారని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. పాలకుర్తి ప్రాథమిక రైతు వ్యవసాయ సహకారం సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం, పాలకుర్తి మండలం వాల్మీడి, అయ్యంగారిపల్లె గ్రామాల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రికి రైతులు ఘనంగా స్వాగతం పలికారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రైతుల కోసం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని తెలిపారు. రాష్ట్ర రైతులకు 24గంటల ఉచిత కరెంటు ఇచ్చిన మహాత్ముడు సీఎం కేసిఆర్ అని రైతుబంధు, రైతుబీమా పథకాలు, దేశానికే



ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతు సమన్వయ సమితి సభ్యులు, పాల్గొన్నారు.

## వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు



*జనగామ, నవంబర్ 8, ప్రభాతవార్త*

కార్తీక పౌర్ణమి వేడుకలు జనగామ జిల్లా వ్యాప్తంగా వైభవంగా కొనసాగాయి. కార్తీక మాసం పర్వదినంలో శ్రీశ్రీశ్రీ జనగామ రేణుకా ఎల్లమ్మతల్లి దేవాలయంలో అమ్మవారికి ఇంటర్నేషనల్ వైశాఖ ఫెడరేషన్ జనగామ జిల్లా అధ్యక్షులు విద్యాలయ నవీన్‌కుమార్‌గుప్తా ఆధ్వర్యంలో అమ్మవారికి ఘనంగా విశేష పుష్పాలంకరణ, ఒడిబియ్యం పండుగ కార్యక్రమాన్ని జరిపించారు. అలాగే పలు ఆలయాలలో భక్తులు ఉదయాన్నే లేచి ప్రత్యేక పూజలు నిర్వహించి కార్తీక పౌర్ణమి వేడుకలను జరుపుకున్నారు.

## సైబర్ భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

### ఎస్ఐ నవీన్‌కుమార్



*బచ్చన్నపేట, నవంబర్ 8, ప్రభాతవార్త*

వరంగల్ పోలీస్ కమీషనర్ తరుణ్‌జోషి, డీసీపీ సీతారాం, ఏసీపీ దేవేందర్‌రెడ్డి, సిఐ నాగబాబుల ఆదేశాల మేరకు సైబర్ భద్రత, జాతీయ భద్రత, రోడ్డుభద్రతలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ నవీన్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి వారికి సైబర్ నేరాల గురించి, రోడ్డు భద్రత జాతీయ భద్రత గురించి అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు ఆన్‌లైన్‌లో మోసాలు జరిగినప్పుడు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, తక్కువ ధరలో వస్తువులు, వాహనాలు అమ్మబడును ఎవరు చెప్పినా నమ్మవద్దన్నారు. మీ బ్యాంక్ ఖాతా పాన్ నెంబర్‌ను అప్‌డేట్ చేసుకొమ్మని వస్తే మీరు పెద్ద మొత్తంలో ప్రైజ్ మనీ గెలుచుకున్నారని ఇలా అనేక రకాలుగా ప్రస్తుతం మోసాలు జరుగుతున్నాయని తెలిపారు. ఆన్‌లైన్ మోసాల పట్ల మీ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఏదైన సైబర్ నేరం జరిగినప్పుడు వెంటనే 1930 కాల్ చేయాలని పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్ఐ సృజన్‌కుమార్, పోలీస్‌సిబ్బంది ఎండి. జమాలుద్దిన్, అనిల్‌వకుమార్, ప్రిన్సిపాల్ కృష్ణవేణి, ఉపాధ్యాయులు విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

## సొసైటి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



*రఘునాథపల్లి, నవంబర్ 8, ప్రభాతవార్త*

మండలంలోని కుసుంబతండాలో కంచనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. చైర్మన్ మాట్లాడుతూ సొసైటి ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. రైతుల ఆర్థిక అభివృద్దే సొసైటి లక్ష్యమన్నారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి ఏ గ్రేడ్ 2060 మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. సొసైటి పరిధిలో ఏడు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. రైతులు నేరుగా కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించాలని దళారీల చేతుల్లో మోసపోవద్దని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మూడు ధర్మ, డైరెక్టర్లు కావటి భాస్కర్ యాదవ్, చల్లా ధామోదర్‌రెడ్డి, ఇల్లందుల రవి, సర్పంచ్‌లు జక్కు రమేష్, కొమురెల్లితో పాటు రైతులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి చేసిన మంత్రి



*పాలకుర్తి, నవంబర్ 2, ప్రభాతవార్త*

అనారోగ్య సమస్యలతో బాదపడుతున్న బాదితులకు సీఎంఆర్ఎఫ్ వరంగల్ మారిందని, లక్షలాది మందికి కోట్లాది రూపాయల నిధులు అందుతున్నాయని అనేక మంది ప్రాణాలు కాపాడుతూ. వారికి ఆర్థికంగా సాయంగా ఉంటుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. పాలకుర్తి నియోజకవర్గ పాలకుర్తి మండలంలోని 20 మందికి 7లక్షల 18500 రూపాయల చెక్కులను మంత్రి పాలకుర్తి క్యాంపు కార్యాలయంలో మంగళవారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం సహాయక నిధి వినియోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## పార్థసారథిపురం చెక్‌డ్యాం వద్ద గుర్తు తెలియని మృతదేహం

*పెనుబల్లి, నవంబర్ 08, ప్రభాతవార్త*

మండల పరిధిలోని పార్థసారథిపురం చెక్‌డ్యాం వద్ద గుర్తు తెలియని మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. మంగళవారం ఉదయం వాట్సాప్‌లలో గుర్తు తెలియని శవం చూసిన మృతుడి భార్య మంగళవారం వీయం. బంజర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఎర్రగుంట గ్రామానికి చెందిన జూపల్లి కృష్ణ (40) గత సంవత్సరం తన తండ్రి చనిపోగా, ఇటీవలె తండ్రి సంవత్సరికం కూడా జరిగింది. తన తండ్రిలేని లోటుతో తీవ్ర మనస్థాపానికి గురైన కృష్ణ ఈ నెల 6వ తేదీన బయటకు వెళ్ళి తిరిగి ఇంటికి రాలేదని, మంగళవారం పార్థసారథిపురం చెక్ డ్యాం వద్ద గుర్తు తెలియని మృతదేహం కనిపించినట్లు స్థానికులు తెలిపటంతో మృతుని భార్య పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో అసహజ మరణంగా పోలీస్‌లు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

## నేరాల అదుపులో ప్రజాప్రతినిధులు కీలకంగా వ్యవహరించాలి

*పెనుబల్లి, నవంబర్ 08, ప్రభాతవార్త*

మండల పరిధిలోని గ్రామపంచాయితీల పరిధిలో నేరాలను అదుపుచేసేందుకు ప్రజాప్రతినిధులు కీలకంగా వ్యవహరించాలని వీయం. బంజర్ ఎస్సై సూరజ్ కోరారు. మండల పరిధిలోని వియం. బంజర్ ఆర్‌కె. ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం ప్రజాప్రతినిధులతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, ఎటువంటి ఆర్థిక సమస్యలు లేకపోయినా ఆత్మహత్యలకు పాల్పడటం బాధాకరం అన్నారు. తల్లిదండ్రులు పిల్లల మనస్తత్వాలను గమనించి మంచిదారిలో నడిచేలా చూసుకోవాలని, ఆండ్రాయిడ్ ఫోన్ సౌకర్యానికి దూరంగా ఉంచాలని సూచించారు. సీనియర్ న్యాయవాదులు కిరణ్ రంజని, వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ చిన్న చిన్న విషయాలకి కేసులు పెట్టుకుని కోర్టు వరకు వచ్చి ఆర్థికంగా, మానసికంగా అనేక కుటుంబాలు చిద్రమవుతున్నాయన్నారు. పౌరుషం, ప్రతీకార చర్యలకు స్వస్తి పలికి గ్రామాల్లో పెద్దమనుషుల సమక్షంలో సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వాహన తనిఖీల్లో గంజాయి పట్టివేత



*ఖమ్మం రూరల్,నవంబర్ 8 ప్రభాతవార్త:*

వాహన తనిఖీల్లో నిషేదిత గంజాయిని పోలీసులు పట్టుకున్న సంఘటన ఇది. కోదాడ క్రాస్ రోడ్డు వద్ద మంగళవారం ఉదయం వాహనాలు తనిఖీలు చేస్తుండగా అనుమానంతో ఇద్దరు వ్యక్తులు గమనించి వారి వద్ద ప్లాస్టిక్ కవర్‌లో ఉన్న గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా రూ. 3వేల విలువచేసే 1200 గ్రాముల గంజాయిని అక్కడికక్కడే పంచనామా నిర్వహించి పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## 17న దివ్యాంగులకు ప్రత్యేక శిక్షణ శిబిరం

*జనాగామ, నవంబర్ 8, ప్రభాతవార్త*

తెలంగాణ సమగ్ర శిక్ష, హైదరాబాద్ ఏఎల్ఐఎంసీ ఆధ్వర్యంలో నవంబర్ 17న జనగామలో దివ్యాంగుల కొరకు ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేయనున్నారు. ఈ శిబిరంలో వైద్యులు దివ్యాంగులను పరిక్షించి ఉపకరణాల అవసరమైన దివ్యాంగులను గుర్తించి వారికి ఉచితంగా ఉపకరణాలను అందజేస్తారు. శిబిరానికి హాజరయ్యే దివ్యాంగులు తీసుకొని రావాల్సిన దృవపత్రాలు ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీ, ఆధాయ దృవీకరణ పత్రం, రేషన్‌కార్డు జిరాక్స్‌కాపి, సరదం సర్టిఫికెట్(వైకల్యం 40శాతం కన్నా ఎక్కువగా ఉండాలి) సదరం సర్టిఫికేట్ లేని వారు ప్రభుత్వ వైద్యుని దగ్గర సర్టిఫికేట్ పొంది దానిపై మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయులతో దృవీకరించి తీసుకురావాలి. రెండు పాస్‌పోటోలు (వైకల్యం ఫోటోలో కనిపించే విధంగా ఉండాలి) ఈ శిబిరంలో 0 నుండి 18 సంవత్సరాల వయస్సు గల దివ్యాంగులకు అర్హులన్నారు.




## రిలయన్స్ అధినేత అంబానీ దిష్టిబొమ్మ దగ్ధం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణ నాయిబ్రాహ్మణ సంఘం నూతన కమిటీని మంగళవారం ఆ సంఘ జిల్లా నాయకుల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. పట్టణ కమిటీ అధ్యక్ష,కార్యదర్శిగా ఏ.క్రాంతి,జంపాల ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాజ్‌కుమార్, కోశాధికారి మల్యాల శ్రీను,అదేవిధంగా శ్రీకాంత్, ప్రవీణ్, రవికుమార్‌లతో నూతన కమిటీని ఎంపిక చేశారు. అనంతరం క్షౌరవృత్తిలోకి అడుగు పెట్టబోతున్న రిలయన్స్ అదినేత అంబానికి వ్యతిరేకంగా భద్రాచలం పట్టణంలో ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ సెంటర్‌లో అంబానీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ జిల్లా, పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## భారత్ జోడో యాత్ర చరిత్రలో నిలిచిపోతుంది

### -కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తెల్లం నరేష్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్‌గాంధీ చేపడుతున్న భారత్‌జోడో యాత్ర దేశ చరిత్రలో నిలిచిపోతుందని దుమ్ముగూడెం మండలం సీతానగరం గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తెల్లం నరేష్ తెలిపారు. రాహుల్ గాంధీ తెలంగాణలో చేపట్టిన భారత్‌జోడో యాత్ర 12 రోజుల పాటు యాత్రలో పాల్గొన్న నరేష్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ .. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు దేశసమైఖ్యత కోసం రాహుల్‌పాదయాత్ర చేస్తున్నారని, త్యాగాలతో తెచ్చుకున్న దేశ స్వాతంత్ర్యాన్ని, రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్న బిజేపీ రాజకీయ లబ్ధి కోసం మత విద్వేశాన్ని చిమ్ముతూ దేశంలో అరాచకం సృష్టిస్తుందని, అందుకు వ్యతిరేకంగా రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రను ఏ శక్తి ఆపలేదని ఆయన అన్నారు. ప్రత్యేక రాష్ట్రం వస్తే సామాజిక తెలంగాణ ఏర్పాటు అవుతుందని అనుకున్న ప్రజల ఆకాంక్షను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చలేదని, కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక తెలంగాణ సాధ్యమని ఆయన అన్నారు. రాహుల్ పాదయాత్రను విజయవంతం చేసిన కార్యకర్తలకు, అభిమానులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## రామాలయంలో జరుగు నిత్యాన్నదానానికి విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో జరుగు నిత్యాన్నదాన కార్యక్రమానికి భద్రాచలం పట్టణానికి చెందిన చక్కా సాయిసుభాష్‌చంద్రబోస్ వారి తండ్రి సుదర్శనదాసు పేరున లక్ష రూపాయల విరాళాన్ని దేవస్థాన అదికారులకు అందజేశారు. మంగళవారం శ్రీస్వామి వారి దర్శనార్థమై విచ్చేసిన ఈయన దర్శనం అనంతరం ఈ విరాళాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వేదపండితులు దేవస్థాన ప్రాంగణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

## 10న మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఆత్మీయ సన్మానం

భద్రాచలం ప్రభాతవార్త :

మాజీ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావుకు అభిమానులు, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో గురువారం ములుగు జిల్లా వాజేడులో ఆత్మీయ సన్మాన సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సమావేశానికి ముఖ్య అతిదిగా తుమ్మల నాగేశ్వరరావు పాల్గొననున్నారని భద్రాచలం నియోజకవర్గ మాజీ ఇన్చార్జ్ మానె రామకృష్ణ ఒక సమావేశంలో తెలియజేశారు. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆత్మీయ అభిమానులు పూర్వ జిల్లాలోని వాజేడు వెంకటాపురం మండలాలకు చెందిన నేతలతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు మండలాలకు చెందిన నేతలు కూడా హాజరుకానున్నారని రామకృష్ణ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా పనిచేసిన కాలంలో ఏజెన్సీ ప్రాంతంలో వేలకోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి వాజేడు, వెంకటాపురం, చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం, చింతూరు, విఆర్‌పురం, కూనవరం, వేలేరుపాడు, కుక్కునూరు, గుండాల, పినపాక వంటి మారుమూల మండలాలలో విద్య, వైద్యం, విద్యుత్, త్రాగునీరు, సాగునీరు, రహదారులు, వాగులలో వంకలలో బ్రిడ్జిలు నిర్మాణం, కూనవరం, విఆర్‌పురం, శబరి నదికి బ్రిడ్జి నిర్మించారని. గ్రామాలలో రోడ్లు రవాణా సౌకర్యం కల్పించారని అన్నారు. ప్రస్తుత తెలంగాణ సరిహద్దు లొట్టిపిట్ట గండి కృష్ణాపురంతో పాటు అనేక వాగులపై వంతెనలు నిర్మాణం చేపట్టారని ఈ నేపథ్యంలో అటు ఉమ్మడి రాష్ట్రంలో ఇటు తెలంగాణ రాష్ట్రంలో మంత్రిగా ఏజెన్సీ అభివృద్ధికి తుమ్మల నాగేశ్వరరావు చేసిన కృషిని చేపట్టినటువంటి అభివృద్ధి పనులు చూసేందుకు



తమ్మలతో పాటు రాజకీయంలో తనతో నడిచిన నేతలు అందరూ వాజేడులో జరిగే ఆత్మీయ సమావేశానికి శ్రీకారం చుట్టారని తెలియజేశారు. తుమ్మల నాగేశ్వరరావు కృషి వల్ల భద్రాచల నియోజకవర్గంలో గతంలో చేపట్టిన శబరి నదిపై బ్రిడ్జి, తాళిపేరు బ్రిడ్జి, తాళిపేరు ప్రాజెక్టు కాలువల ఆధునికరణ గురించి భద్రాచలం కరకట్ట నిర్మాణం వంటి పలు అభివృద్ధి పనులపై సమావేశంలో సమీక్ష చేయనున్నారని ఈ సమావేశానికి తుమ్మల అభిమానులు, టిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా భద్రాచలం నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారని భద్రాచలం టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ మానే రామకృష్ణ తెలిపారు.

## పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల ప్రధాన కార్యదర్శి చల్లా వెంకట నారాయణ ఆధ్వర్యంలో టిపిసిసీ అధ్యక్షులు మల్కాన్‌గిరి ఎంపీ ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్‌గా పేరు తెచ్చుకున్న నేత ఎనుముల రేవంత్ రెడ్డి అని, సాధారణ జడ్పిటిసి స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి లీడర్‌గా ఎదిగిన ఆయన జీవితం ఎందరికో ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా బి బ్లాక్ అధ్యక్షురాలు బర్ల నాగమణి, బూర్గంపహాడ్ టౌన్ అధ్యక్షులు మంద నాగరాజు, సీనియర్ నాయకులు పాశికంట నాగ మురళి, పూలగొండ ప్రభాకర్, భాగి వెంకట్రావు, మాదిశెట్టి లక్ష్మణరావు, గోనెల సడాలు, ఎస్‌కే.చోటే, కువారపు వెంకటేష్, మహిళ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మైపా మణి, పుట్టి లక్ష్మి, రాసమల్ల కమల, బాసిబోయిన పాపారావు తదితరులు పాల్గొన్నారు.

**-అంజనాపురంలో**

బూర్గంపహాడ్ మండలం అంజనాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సోషల్‌మీడియా ఇంచార్జ్ తేజావత్ హరీష్ ఆధ్వర్యంలో టీపీసీసీ అద్యక్షులు రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మహిళా ప్రధాన కార్యదర్శి సుగుణ, వీరు, జయంత్, ఉసేన్, అనిల్, రాముడు, ఉసేన్, శంకర్, సురేష్, నాగరాజు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.





## ఉపాధి హామీ పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

### -పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

### -మచ్చా వెంకటేశ్వర్లు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని జాతీయ ఉపాధి హామీపథకం ద్వారా పనులు చేసిన కూలీలకు పెండింగ్ బిల్లులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం మండలం వ్యవసాయ కార్మిక సంఘం మహాసభ సోయం వీర్రాజు అధ్యక్షతన ములకపాడు గ్రామంలోని యలమంచి సీతారామయ్య భవన్ వద్ద మంగళవారం జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిదిగా మచ్చా వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ .. ఏజెన్సీ లో ఇప్పటి వరకు సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, పేదలకు ఇండ్లస్థలాలు ఇవ్వడంతో



పాటు ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 21, 22వ తేదీలలో దుమ్ముగూడెం మండలంలో జరిగే జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యలమంచి వంశీకృష్ణ, కారం పుల్లయ్య, సరియం రాజమ్మ, మర్మం చంద్రయ్య, కూరం వీరభద్రం, సోడి రాంబాబు, మహ్మద్‌భేగ్, వాగే ఖాదర్‌బాబు, పాయం రాంబాబు, సరియంప్రసాద్, బొల్లి సత్యనారాయణ, సాంబశివరావు, రాజేశ్వరి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

**-దుమ్ముగూడెం మండల నూతన కమిటీ ఎన్నిక**

దుమ్ముగూడెంమండల సీపీయం అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా కుంజా వీర్రాజు, మర్మం చంద్రయ్యలతో పాటు మరో 22 మంది సభ్యులను ఎంపిక చేశారు.



# పేద ప్రజలకు భూములు పంచింది సీపీఎం: పొన్నం





*ఎర్రుపాలెం,నవంబర్ 8, ప్రభాతవార్త :*
ఎర్రుపాలెం, రేమిడిచర్ల, రమణబీడు భూములను పేద ప్రజలకు పంచి పెట్టేందుకు ఆనాటి శాసన సభ్యులు కృషితో సీపీఎం చేసిన పోరాటాల ఫలితంగా పేద ప్రజలకు భూములను పంచిపెట్టడం జరిగిందని సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు గుర్తు చేశారు. రేమిడిచర్ల గ్రామంలోని ప్రజలు సీపీఎం పార్టీ నాయకులకు ఊరి చివరకు ఎదురొచ్చి మేళ తాళలతో, డప్పులతో పూలు చల్లుకుంటూ పెద్దఎత్తున గ్రామంలోకి స్వాగతం పలికారు. నూతనంగా ఏర్పాటు చేసిన సీపీఎం పార్టీ దిమ్మెను పార్టీ జెండాను ఆవిష్కరించారు. బహిరంగ జరిగిన సభలో పొన్నం మాట్లాడుతూ రేమిడిచర్ల, రామాపురం, కొత్తపాలెం, గ్రామకంఠంగా ఉన్న 300 ఎకరాల రమణబీడు భూములను పేదలకు పంపకం కోసం సీపీఎం ఎన్నో పోరాటాలు నిర్వహించామని, నిర్బంధాలు, కేసులు, జైళ్ళ జీవితాన్ని నాయకులు అనుభవించామని తెలిపారు. ఆనాడు మధిర శాసన సభ్యులుగా బోడేపూడి వెంకటేశ్వరరావు, కట్టా వెంకట నర్సయ్య, పేద ప్రజలకు భూముల పెంపకం కోసం కృషి చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వ పరిశ్రమల స్థాపన కోసం 60 ఎకరాల భూమిని కేటాయించడం జరిగిందని తెలిపారు. మిగులు 60 ఎకరాల భూములలో 20సంవత్సరాలు పైబడిన నేటికి ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం పరిశ్రమల స్థాపన కోసం పాలకవర్గాలు, నేటి ప్రజాప్రతినిధులు ఎటువంటి ప్రయత్నాలు చేయలేదని విమర్శించారు. మిగులు భూములలో పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడం కోసం పోరాటాలు నిర్వహి స్తామని, పరిశ్రమలు స్థాపించడం ప్రభుత్వాలకు చేత కాకపోతే వాటి కోసం కేటాయించిన 60ఎకరాల మిగులు భూమిని పేద ప్రజలకైనా పంచాలని డిమాండ్ చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీజేపీ పార్టీని గద్దెదించే వరకు సీపీఎం నిరంతరం శక్తి మేరకు పనిచేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా దోచిపెడుతుందని విమర్శించారు. నాగపూర్ హైవే రోడ్డు మార్గం సామాన్య ప్రజలకు ఉపయోగపడేది కాదని వ్యాపారస్తుల కోసం ఏర్పాటు చేస్తుందన్నారు. మనం దిగటానికి ఎక్కటానికి అవకాశం ఉండదని తెలిపారు. మునుగోడులో జరిగిన ఉప ఎన్నికలలో బీజేపీని నిలవరించడం కోసమే టీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలిపామని, వామపక్షాల మద్దతుతోనే విజయం సాధించడం జరిగిందని తెలిపారు. రానున్న ఎన్నికలలో పొత్తులు ఉంటాయని ప్రజలు చర్చించుకుంటున్నారన్నారు. డిసెంబర్ 5వ తేదీన పెద్ద బహిరంగ సభను ఏర్పాటు చేశామని,ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని, సభను విజయవంతం చేయాలని కోరారు. మండల కార్యదర్శి వీరయ్య మాట్లాడుతూ మిగులు భూమిని పేద ప్రజలకు పంచడమా...? పరిశ్రమలను స్థాపించి నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమా...? అనే నినాదంతో 21న తహశీల్దార్ కార్యాలయం వద్ద దర్నా నిర్వహిస్తామన్నారు. రేమిడిచర్లలతో పాటు మండల కేంద్రమైన ఎర్రుపాలెం రైల్వే గేటు పైన అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని, రైల్వే స్టేషన్ వద్ద దర్నా నిర్వహించి వినతిపత్రం ఇస్తామని తెలిపారు. అనంతరం వివిధ పార్టీల నుండి 15 కుటుంబాల వారు సీపీఎం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సగుర్తి సంజీవరావు, గామాసు జోగయ్య, లగడపాటి అప్పారావు, మాదల వెంకటనర్సయ్య, బుర్రి రవికుమార్, కొండపాటి శివయ్య, కొండపాటి గురవయ్య, కూడెల్లి నాగేశ్వరరావు, నాగులవంచ వెంకట్రామయ్య ,తాళ్లూరి వెంకటనారాయణ, మస్తాన్‌వలి, కోటి సుబ్బారెడ్డి, ఆవుల వెంకటేశ్వర్లు, ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.

# దేశ రైతాంగం కేసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటోంది

## ఎమ్మెల్యే ఆరూరి రమేష్





*ఐనవోలు, నవంబర్ 8, ప్రభాతవార్త*
యావత్ దేశ రైతాంగ కేసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. మంగళవారం మండలంలోని రామ్‌నగర్ గ్రామంలో నందనం సొసైటి ఆద్వర్యంలో నిర్వహించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొని డీసీసీబి చైర్మన్ మార్నేని రవీందర్ రావుతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. తెలంగాణలో సీఎం కేసిఆర్ అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు, యావత్ దేశ రైతాంగం కోరుకుంటుందని అన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపిపి మార్నేని మధుమతి అధ్యక్షతన కళ్యానలక్ష్మి చెక్కులను పంపిణి చేశారు.

వివిధ గ్రామాలకు చెందిన 68 లబ్ధిదారులకు చెక్కులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పివైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, జడ్పి కోఆప్షన్ నెంబర్ ఉస్మాన్‌అలీ, సొసైటి వైస్ చైర్మన్ తక్కళ్లపెల్లి చందర్‌రావు, ఏవో కవిత, సొసైటి డైరెక్టర్లు, మండల పార్టీ అద్యక్షులు కోల శంకర్‌రెడ్డి, రైతుబందు కోఆర్డినేటర్ మజ్జిగ జైపాల్, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, తహసీల్దార్ రాజేష్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## బిసీ కళాశాలకు అన్ని సౌకర్యాలను కల్పించాలి



*నర్సంపేట, నవంబర్ 8, ప్రభాతవార్త*
నూతనంగా మంజూరైన బీసీ కళాశాల బాలికల వసతి అద్దె భవనం మరియు వంట సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఎబిసిడబ్ల్యూఓ సిహెచ్ రవీందర్ రెడ్డి ద్వారా వరంగల్ జిల్లా కలెక్టర్‌కు ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు.ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ మాట్లాడుతూ నర్సంపేట డివిజన్‌లోని ఖానాపూర్ బీసీ కళాశాల బాలికల వసతి గృహం మంజూరై ఆరు నెలలు గడుస్తున్నప్పటికీ కళాశాల బాలికల హాస్టల్ అద్దె భవనం మరియు హాస్టల్లో పనిచేసే వంట సిబ్బంది లేకపోవడం వలన ఖానాపూర్ హాస్టల్ విద్యార్థులు మరియు నర్సంపేట బీసీ కళాశాల బాలికల హాస్టల్ ఒకే చోట నిర్వహించడం వలన విద్యార్థులకు గదులు సరిపడ లేకపోవడం వలన చాలామంది విద్యార్థులు ప్రవేట్ హాస్టల్ ఆశ్రయిస్తూ మరికొంత మంది విద్యార్థులు ఇంటి వద్ద నుండి రోజువారీగా కళాశాలకు వచ్చే పరిస్థితి నెలకొందని అన్నారు.కావున జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి బీసీ ఖానాపూరం కళాశాల హాస్టల్ విద్యార్థులకు అద్దె భవనంతో పాటు అందులో పనిచేసే వంట సిబ్బందిని తక్షణమే ఏర్పాటు చేసి విద్యార్థులను ఆదుకోవాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో వంశీ, శ్రీకాంత్, వినయ్, ప్రశాంత్, ప్రవీణ్, వినయ్, శ్రీకాంత్, ప్రవళిక, రమ్య, కావ్య శ్రీ, మంజూల, రమ్య,సునీత, రజిత, అనిత తదితరులు

## ఘనంగా రేవంత్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు



*నెక్కొండ, నవంబర్ 8, ప్రభాతవార్త*
కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి 53వ పుట్టిన రోజు వేడుకలను నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో కేక్ కట్ చేసి స్వీట్లు పంచి ఘనంగా నిర్వహించారు. టిపిసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ 2023 లో అధికారంలోకి రావడం ఖాయమనీ ఆశాభావం వ్యక్త చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, ఓబీసీ మండల అధ్యక్షుడు మాదాటి ప్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి, కొమ్మరెడ్డి సుధాకర్ రెడ్డి, ఈదునూరి సాయికృష్ణ, మెట్టు నరసింహారెడ్డి, ప్రభాకర్ రావు, లావుడ్య తిరుమల్, రావుల మహిపాల్ రెడ్డి, సంగం ప్రశాంత్, జాటోత్ భిక్షపతి, నాయకులు బండి శివ, ఈదునూరి ప్రభాకర్, వెంకన్న, చిన్న సుబ్బారెడ్డి, వె ంకట్ రెడ్డి, కుసునోత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## అఖిల భారత యాదవ సంఘం వన భోజనాల కరపత్రం విడుదల



*ఎర్రుపాలెం, నవంబర్ 8, ప్రభాతవార్త :*
ఎర్రుపాలెం టౌన్‌లో అఖిల భారత యాదవ మహాసభ వనభోజనాల సంరద్భంగా ఈ నెల 13తేతీన జరుగు వనభోజన కార్యక్రమాల కరపత్రాలను అఖిల భారత యాదవ మహాసభ గౌరవాధ్యక్షులు డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ యూత్ అధ్యక్షులు టెలిఫోన్ అడ్వైజర్ బోర్డు మెంబర్ సిత్తారు సింహాద్రి యాదవ్ చేతుల మీదుగా మంగళవారం ప్రారంభించారు. మండలంలోని యాదవ సోదరులు అందరూ ఈ నెల 13వ తేదీన ఖమ్మంలో చెరుకూరి మామిడితోటలో జరుగు అఖిల భారత యాదవ మహాసభ వన సమారాధన కార్యక్రమానికి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం సర్పంచ్ మొగిలి అప్పారావు, తెల్లపాలెం సర్పంచ్ పెరుగు రామకృష్ణ, గుమ్మ సైదులు యాదవ్, రాజోలు దేవరపాడు వైఎస్ సర్పంచ్ దుద్దుకూరి తిరుపతిరావు, నాగనబోయిన కాలేశ్వరరావు, బుర్ర నారాయణ, మగినం పోల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న ఆలయం మూసివేత



*ఎర్రుపాలెం, నవంబర్ 8, ప్రభాతవార్త :*
చంద్రగ్రహణం సందర్భంగా మంగళవారం ఉదయం 9గంటలకు జమలాపురం దేవస్థానం ద్వారబంధనం చేయనైనది. తిరిగి రేపు ఉదయం 9గంటలకు భక్తుల దర్శనం ప్రారంభం అవుతుంది.

## అధిక దిగుబడినిచ్చే మొక్కజొన్నను సాగుచేయాలి



*గీసుగొండ,నవంబర్ 8, ప్రభాతవార్త*
రైతులు అధిక దిగుబడినిచ్చే మొక్కజొన్న విత్తనాలనే సాగుచేయాలని యుపీఎల్ కంపెనీ వరంగల్ జిల్లా జోనల్ మేనేజింగ్ డైరెక్టర్ చింతము వినయ్ తెలిపారు. గీసుగొండ మండల కొనయమాకుల గ్రామాల్లో మంగళవారం యుపిఎల్ కంపెనీ వారు మొక్క జొన్నసాగు విధానంపై గ్రామంలో ప్రదర్శన నిర్వహించి సాగు విధానంపై రైతులకు అవగాహణ కల్పించారు. అనంతరం యుపిఎల్ అడ్వాంటా పీఏసీ 741 అనే రకం, మొక్కజొన్న సీడ్‌ను స్థానిక గ్రామ రైతు సాంబరాజు తమ పొలంలో సాగు చేయగా ఎకరానికి 49 క్వింటాళ్లు రావడంతో కంపెనీ వారు రైతును అభినందించారు.చింతం వినయ్ మాట్లాడుతూ రైతులు, గుర్తింపు లేని కంపెనీల విత్తనాల వాడి మోసపోవద్దని యుపిఎల్ కంపెనీ అన్ని రకాల నాణ్యతమైన విత్తనాలు రైతులకు అందిస్తున్నది. (పీఏసీ 741 అడ్వాంట్) రకము మొక్కజొన్న విత్తనాలు వేసి రైతులు అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.




## దుమ్ముగూడెం మండలంలో పత్తిమార్కెట్‌యార్డ్‌ను నిర్మించాలి

**-తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వంశీకృష్ణ**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలంలోని పత్తిసాగుచేసుకుంటున్న రైతులకు తమ పంటను విక్రయించేందుకు దుమ్ముగూడెం మండలంలో పత్తి మార్కెట్‌యార్డ్‌ను నిర్మించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు యలమంచి వంశీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాలలో పత్తిపంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. దుమ్ముగూడెం మండలంలో సుమారు అధికారికంగా రూ.16వేల ఎకరాలు, అనధికారికంగా రూ.15వేల ఎకరాలకు పైగా రైతులు పత్తిపంటను సాగు చేసుకుంటున్నారని తమ పంటను అమ్ముకునేందుకు మండలంలో మార్కెట్ యార్డ్ లేక దళారులు నమ్మి మోసపోతున్నారని, క్వింటాకు రూ.500లకు పైగానే మార్కెట్‌కు తీసుకువెళ్ళడానికి రైతుకు ఖర్చు అవుతుందని దీని వలన రైతాంగం సుమారు రూ.6 నుండి రూ.7కోట్లలు నష్టపోతున్నారని ఆయన అన్నారు. దుమ్ముగూడెం మండలంలో మార్కెట్ యార్డ్ నిర్మాణం చేయకపోయినా కనీసం మినీ మార్కెట్‌యార్డ్ అయిన ప్రభుత్వం యుద్దప్రాతిపదికన నిర్మించి పత్తిపంటను కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నిజంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మేలు చేయాలని భావిస్తే దుమ్ముగూడెం మండలంలోని పత్తి రైతులు ఎదుర్కొంటున్న మార్కెట్ యార్డ్ సమస్యను పరిష్కరించాలని ఆయన హితవుపలికారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కమిటీ సభ్యులు యాసా శ్రీనివాసరెడ్డి, వాగే ఖాదర్‌బాబు, కుమ్మరికుంట సాంబశివరావు, బిల్లా ముత్యాలరావు, బిల్లా దివాకర్‌రావు, సోయం కృష్ణమూర్తి, రాంబాబు, వెంకన్న, సోయం హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

*పరకాల, నవంబర్ 8, ప్రభాతవార్త*

తెలంగాణ కాంగ్రెష్ పార్టీ పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం పరకాల పట్టణంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను కా ంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పట్టణ సమన్వయ కమిటీ అధ్యక్షుడు దూబాసి వెంకటస్వామి మాట్లాడుతూ రేవంత్‌రెడ్డికి పీసీసీ అధ్యక్ష పదవి ఇచ్చిన తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి మంచి జోష్ రావడం జరిగిందన్నారు. తెలంగాణలో రేవంత్‌రెడ్డి పీసీసీ అధ్యక్ష పదవి తీసుకున్న తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్దిచెప్పే విధంగా ఎక్కడ సభలు చెప్పినా ప్రజలు సభకు రావడం జరిగిందని ఈ క్రమంలో దళిత బందు పథకాన్ని అమలు చేయాలని అదేవిధంగా బీసీ మైనార్టీలకు కూడా సంక్షేమ బందువులను అమలు చేయాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని తలవంచే విధంగా సభలను నిర్వహించడం జరిగిందన్నారు. 2023 ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి 85 సీట్లు రావడం ఖాయమని వెంకటస్వామి జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ చైర్మన్ కట్కూరి దేవేందర్‌రెడ్డి, ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, కాంగ్రెస్ సేవాదల్ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్, మాజీ ఎంపిపి ఒంటేరు రాంమూర్తి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెల్లి సదన్‌కుమార్, మంద నాగరాజు, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ అలీ, యూత్ కాంగ్రెస్ నాయకులు పబ్బ శ్రీనివాస్, మచ్చ సుమన్, మడికొండ చంగల్, చందుపట్ల రాజిరెడ్డి, జీవన్‌రెడ్డి, మాచబోయిన రాజు, రాము, కాంగ్రెస్ నాయకులు, బండారి కృష్ణ, మద్దెల భద్రయ్య, కొయ్యడ రాజేష్, మంద చిన్ని పాల్గొన్నారు.

# నేను ఉన్నాను.. అధైర్యపడకండి

**-దివ్యాంగుల గోడును**
**స్వయంగా చూశాను**
**-మాట ఇచ్చాను నిలబెట్టుకున్నాను**
**-ప్రజా ప్రస్థాన పాదయాత్రలో హామీ**
**-25 మందికి షర్మిల ట్రై**
**సైకిళ్లు చేయూత**



*రఘునాథపాలెం,నవంబర్ 8 ప్రభాతవార్త:*

నేను ఉన్నాను.. అధైర్య పడకండి, మాట ఇస్తే నిలబెట్టుకోవడం వైఎస్ఆర్ బిడ్డగా నెరవేరుస్తున్నాను. దివ్యాంగుల గోడును ఎవరో చెబితే వినడం కాకుండా స్వయంగా చూశాను. వారి ధీన స్థితిని కండ్లారా చూసి చలించిన తాను ఎదో చేయాలనే తపన, తాపత్రయంతో వారికి ఆర్థిక సాయం పేరిట ట్రై సైకిళ్ల చేయూతనిచ్చి అక్కున చేర్చుకున్నారు. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఖమ్మం జిల్లా ప్రజా ప్రస్థాన పాదయాత్రలో దివ్యాంగులు ఆమెను స్వయంగా కలిసి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఆ సందర్భంలో ఆమె ఇచ్చిన హామీ మాటలను పురస్కరించుకొని జిల్లాలో సుమారు 25 మందికి ట్రై సైకిళ్లను హైదరాబాద్ నుంచి ఖమ్మంకు పంపించారు. ఒక్కొ ట్రై సైకిల్ విలువ రూ. 6500 చొప్పున వాటిని జిల్లా అధ్యక్షులు లక్కినేని సుదీర్ స్వాధీనం చేసుకొని షర్మిల ఆదేశాల మేరకు దివ్యాంగులకు అందజేయడం జరిగింది. మొదటి విడతగా వచ్చిన వాటిని పొందిన దివ్యాంగులకు త్వరలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మిగతా వారికి కూడా అందజేయడం జరుగుతుందని వైఎస్ షర్మిల ప్రకటించినట్లు సుదీర్‌బాబు తెలిపారు. ఖమ్మం అర్బన్ మండలం, బోనకల్ మండలం, చింతకాని మండలాల్లోని దివ్యాంగులకు మొదటి విడతగా ట్రై సైకిళ్ల అందజేశారు.

## దేశ రైతాంగం కేసిఆర్ నాయకత్వం కోరుకుంటుంది

**ఎమ్మెల్యే ఆరూరి రమేష్**

*ఐనవోలు, నవంబర్ 8, ప్రభాతవార్త*



యావత్ దేశ రైతాంగ కేసిఆర్ నాయకత్వాన్ని కోరుకుం టుందని వర్దన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. మంగ ళవారం మండలంలోని రామ్‌నగర్ గ్రామంలో నందనం సొసైటి ఆద్వర్యంలో నిర్వహించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొని డీసీసీబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావుతో పాల్గొని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో సీఎం కేసిఆర్ అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు, యావత్ దేశ రైతాంగం కోరుకుంటుందని అన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపిపి మార్నేని మధుమతి అధ్యక్షతన కళ్యానలక్ష్మి చెక్కులను పంపిణి చేశారు. వివిధ గ్రామాలకు చెందిన 68 లబ్దిదారులకు చెక్కులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పివైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, జడ్పి కోఆప్షన్ నెంబర్ ఉస్మాన్‌అలీ, సొసైటి వైస్ చైర్మన్ తక్కళ్లపెల్లి చందర్‌రావు, ఏవో కవిత, సొసైటి డైరెక్టర్లు, మండల పార్టీ అద్యక్షులు కోల శంకర్‌రెడ్డి, రైతుబంధు కోఆర్డినేటర్ మజ్జిగ జైపాల్, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, తహసీల్దార్ రాజేష్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్, బిజెపిని గద్దె దింపాలి

**యువత మార్పు కోరుకుంటుంది**

**బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు శనిగరపు శ్రీనివాస్**

*పరకాల, నవంబర్ 8, ప్రభాతవార్త*



దోపిడి పాలకులైన టిఆర్ఎస్, బిజెపి పార్టీలను గద్దె దింపేందుకు బహుజన సైన్యం సిద్దం కావాలని బిఎస్పీ జిల్లా అధ్యక్షుడు శనిగరపు శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. మంగళవారం పరకాల పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షులు ఎల్తూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పరకాల అసెంబ్లీ స్థాయి సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఎస్పి జిల్లా అధ్యక్షుడు శ్రీనిగరపు శ్రీనివాస్ మాట్లాడుతూ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్పి పిలుపు అందుకొని యువతరం అంత స్వచ్ఛందంగా బీఎస్పి పార్టీ వైపు వస్తున్నారని తెలిపారు. దీంట్లో భాగంగానే ఈ నెల 11న ఆత్మకూరు, 13న నడికూడ, 15న పరకాల, 17న దామెర, 19న గీసుగొండ, 21న సంగెం మండలాల విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువత మార్పు కోరుకుంటుందని ఆ మార్పు బీఎస్పీ తోనే సాధ్యమని తెలిపారు. ఆదిపత్య, దోపిడి, నిరంకుష పాలన నుండి రాష్ట్రాన్ని విముక్తి చేస్తామని వివరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఆరు మండలాలకు ఇంచార్జిలను నియమించారు. నాయకులు రాజు, కిషోర్, ప్రదీప్, వెంకటేష్, బిక్షపతి, కుమార్, మహేందర్ పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన బిజెపి నేతలు

*పరకాల, నవంబర్ 8, ప్రభాతవార్త*

భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ శాఖ అధ్యక్షులు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో పరకాల గ్రామ శివారులోని వ్యవసాయదారుల పత్తి, కూరగాయులు వరి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతికి వచ్చిన పంటలను పందులు ద్వంసం చేయడం కలియ తిరుగుతూ ఉండటం వలన రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. గతంలో పందుల యజమానులకు మున్సిపల్ కమీషనర్‌కు రాతపూర్వకంగా కూడా తెలియజేసినప్పటికి నేటి వరకు ఎలాంటి చర్య తీసుకోలేదన్నారు. గతంలో గ్రామపంచాయతీ పాలకవర్గం ఇలాంటి సంఘటన జరిగినప్పుడు రైతులను పందుల యజమానులను పిలిపించి



కట్టడి చేశారన్నారు. పంట నష్టపోయిన రైతులు పందుల యజమనులను విషయం వివరించగా టిఆర్ఎస్ అధికార పార్టీ ప్రతినిధి స్థానిక ఎమ్మెల్యే అనుచరుడు దుర్భాషలాడి బెదిరించి రైతుల పైన్నే ఎస్సీ ఎస్టీ కేసు పెట్టారని చెప్పారు. రైతులకు పంట నష్టం చెల్లించి వారికి అండగా ఉండాల్సిన ప్రభుత్వ అధికారులు కేసులు పెట్టడాన్ని బిజెపి పరకాల పట్టణ శాఖ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ విషయం తెలిసినప్పటికి స్థానిక ఎమ్మెల్యే రైతులకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. లేని పక్షంలో బిజెపి పార్టీ రైతుల పక్షాన పోరాడి రైతులకు న్యాయం జరిగే వరకు బిజెపి పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, దేవునూరి మేఘనాథ్, స్థానిక కౌన్సిలర్లు, కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణచారి, మాజీ మున్సిపల్ చైర్మన్ మార్త రాజభద్రయ్య, ప్రధాన కార్యదర్శి గాజుల నరింజన్, రైతులు కోడెల శ్రీనివాస్, ఆకుల రాంబాబు, ఆకుల బిక్షపతి, పిట్ట కిషోర్, ఆకుల రాజేందర్, దుప్పటి కలింగ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే వనమా

**-ఇన్సూరెన్స్ చెక్కు అందజేత**

*చుంచుపల్లి, ప్రభాతవార్త :*

చుంచుపల్లి మండలం నంద తండ గ్రామపంచాయతీ హౌసింగ్ బోర్డ్ కాలనీలో 7 నెలల కిందట రోడ్డు ప్రమాదంలో మరణించిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త డి.ముల్లయ్య కుటుంబానికి రూ.2లక్షల టిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును వారి భార్య అయిన దేవి కుమారి, కూతురు మౌనికకు స్వయంగా తన చేతుల మీదుగా చెక్కును కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమా మాట్లాడుతూ.. టిఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ కార్యకర్తలకు అండగా ఉంటారని, కొత్తగూడెం నియోజకవర్గంలో ఏ కార్యకర్తకు కష్టం వచ్చినా తను ముందుండి చూసుంటానని, కార్యకర్తలే నాకు బలమని అని అన్నారు. ఈ కార్యక్రమంలో



జిల్లా జడ్పీవైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపిపి బాదావత్ శాంతి, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య రాంబాబు, ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, కో ఆప్షన్ సభ్యులు ఆరిఫ్ ఖాన్, సర్పంచ్ మాలోతు లక్ష్మి, మండల ఎస్టీ నాయకులు విజయ్ నాయక్, టిఆర్ఎస్ నాయకులు గడ్డం వెంకటేశ్వర్లు, కుమారస్వామి, మొహమాద్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.




## వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ

**-కోయగట్టు పిల్లలకు అందజేసిన రమేష్ రాథోడ్**

*పాల్వంచ, ప్రభాతవార్త :*



మంగళవారం బంద్రుగొండ పంచాయతీ పాల్వంచ మండల పరిధిలో ఉన్న కోయగట్టు గోత్తికోయ పిల్లలకు నోట్‌బుక్స్, పెన్స్, పెన్సిల్, బిస్కెట్లు, రమేష్ రాథోడ్ చేతుల మీదుగా అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజు ఆర్థిక సహకారంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ వెగేశ్న శ్రీనివాసరాజు సహకారంతో అందజేయటం ఆనందకరం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం బాధ్యులు మాలోత్ రమేష్, నిమ్మల రాంబాబు, రమేష్, మనోజ్, పద్దం లక్షమయ్య, పద్దం దేవా, మడకం భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## పీవీకే 5గనిలో మ్యాన్ రైడింగ్‌ను త్వరగా ప్రారంభించాలి

**-వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్**

*కొత్తగూడెం, ప్రభాతవార్త :*



పీవీకే5గనిలోనికి టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ దిగి పని ప్రదేశాలను మంగళవారం పరిశీలించారు. ముఖ్యంగా గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్‌తో కలసి అండర్ గ్రౌండ్‌లోకి దిగిన రజాక్ మ్యాన్ రైడింగ్ ఏర్పాటు కొరకు జరుగుచున్న పనులను పరిశీలించారు. మ్యాన్ రైడింగ్ పనులు త్వరగా పూర్తిచేసి కార్మికులకు అందుబాటులోకి తేవాలని తద్వారా కార్మికులు పడుతున్న ఇబ్బందులను తొలగించాలని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్‌ని, ఏజెంట్ బి.రవీందర్‌ని కోరారు. యాక్టింగ్ చేసిన కార్మికులకు ప్రొమోషన్స్, ఏ సెన్సియల్ స్టాఫ్ ప్లేడ్‌లు, ఓటీలు చేసినవారికి ఓటీ కట్టివ్వాలని తదితర సమస్యలు మేనేజర్, ఏజెంట్‌లతో మాట్లాడారు. వారు మ్యాన్ రైడింగ్‌ను త్వరలో ప్రారంభిస్తామని, ఇతర సమస్యలను కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రం, పిట్ సెక్రటరీ చిలక రాజయ్య, ఓవర్ మేన్స్ చంద్రమౌళీ, శివ, రామారావు, చంద్రకాంత్ పాల్గొన్నారు.

## సాగుభూమిని ఆటస్థలానికి కేటాయించడం తగదు

**-సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

ఎన్నో సంవత్సరాలుగా ఆదివాసీ రైతులు సాగుచేసుకుంటున్న పోడు భూమిని రెవెన్యూ అధికారులు ఆటస్థలానికి కేటాయించడం తగదని సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద డివిజన్ నాయకులు సాయన్న అన్నారు. మండల పరిధిలోని అడివి రామవరం గ్రామానికి చెందిన సున్నం వీరభద్రం అనే రైతు ఎన్నో సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకుంటున్న పోడుభూమిని దుమ్ముగూడెం మండల రెవెన్యూ అదికారులు ఆటస్థలానికి కేటాయించడం అన్యాయమని అన్నారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపంద మండల కమిటీ నాయకులతో కలిసి పోడుభూమిని పరిశీలించారు. ఆదివాసీలు సాగుచేసుకుంటున్న భూముల జోలికి వస్తే ఊరుకునేది లేదని, ఉద్యమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంద నాయకులు కామయ్య, సునీత, సీతారాములు, భీమయ్య, సుధాకర్, బాలకృష్ణ, మారయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.



## సిద్దిపేట మెడికల్ కాలేజీలో మండలవాసికి ఎండీ సీటు

*అశ్వాపురం,నవంబర్08,ప్రభాతవార్త.*



మండలంలో అందరి మన్ననలు పొందుతున్న,అశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ సత్యప్రకాష్ తనయుడు అజయ్‌ప్రకాష్‌కి సిద్దిపేట మెడికల్ కాలేజీ ఎండీ సీటు లభించింది.పాఠశాల స్థాయి నుండి ఉత్తమ ఫలితాలు సాధించిన అజయ్ నిజామాబాద్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ పూర్తిచేశాడు.అజయ్‌కు ఎండీ సీటు సాధించడంపట్ల తండ్రికి, తనయుడికి స్నేహితులు, బంధువులు,గ్రామస్తుల నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

## 26 క్వింటాల రేషన్ బియ్యం పట్టివేత

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండల పరిధిలోని ములకపాడు గ్రామం వద్ద మంగళవారం ట్రాన్స్‌పోర్ట్ అధికారులు దాడులు నిర్వహించి అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 26 క్వింటాల రేషన్‌బియ్యాన్ని దాడి చేసి పట్టుకున్నారు. ములకపాడు గ్రామం వద్ద ఇద్దరు వ్యక్తులు అక్రమంగా రేషన్‌బియ్యం నిల్వ ఉంచారనే సమాచారం మేరకు ఈ దాడులు నిర్వహించారు. పట్టుకున్న బియ్యాన్ని దుమ్ముగూడెం పోలీసులకు అప్పగించారు.

## రేపు ఉచిత మెగా వైద్య శిబిరం

*వైద్య విభాగం,నవంబర్ 8 ప్రభాతవార్త:*

ఖమ్మం నగరంలోని ప్రశాంతి హాస్పిటల్, మాతృభూమి సేవా సొసైటీ వారి ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీ గురువారం ఉచిత మెగా వైద్య శిబిరం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఉదయం 9 నుండి మధ్యాహ్నం వరకు 60వ డివిజన్ పరిధిలోని అర్బన్ మండలం రామన్నపేటలో జరిగే శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకోదలచినవారు తమ వెంట పాత రిపోర్టులను తీసుకొని రావాలని విజ్ఞప్తి చేశారు.

# నెల్లిపాక సొసైటీపై ప్రచురించిన కథనం అవాస్తవం

*అశ్వాపురం,నవంబర్08,ప్రభాతవార్త.*

మండలంలోని నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం ప్రస్తుత పాలకవర్గానికిచెందిన సంఘుసిబ్బంది కుంభకోణానికి పాల్పడినట్లు ఓ దినపత్రికలో ఆదివారం ప్రచురించగా,సదరు పత్రికావిలేకరిపై సోమవారం సంఘ చైర్మన్ ధ్వజమెత్తినట్లు వ్రాసుకోవడం వాస్తవంకాదని సంఘం అధ్యక్షులు తుక్కాని మధుసూదన్‌రెడ్డి,సీఈఓ రామారావు తెలిపారు.మంగళవారం ఉదయం మొండికుంటలోని సంఘ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత పాలకవర్గం హయాంలో జరిగిన అవకతవకలపై 51ఎంక్వయిరీ



వాస్తవమేనని,గతంలో లావాదేవీలు మాన్యువల్ రూపంలో జరిగినపుడు డే బుక్,క్యాష్‌బుక్‌లో రికార్డు చేసేవారమని,ఇప్పుడు ప్రతిరోజు ఆన్‌లైన్‌లో లావాదేవీలు అప్‌డేట్ జరుగుతున్నందున అవినీతి జరిగే ఆస్కారం లేదని తెలిపారు.సంఘ ఉద్యోగి ఎరువులు విక్రయించిన సొమ్మును తన స్వంతానికి వాడుకుంటే డైరెక్టర్లు మందలించగా గతనెల 8న బ్యాంకులో జమచేశాడన్న విషయం వాస్తవంకాదని,గతనెల 8వ తారీఖు రెండవ శనివారం,9న ఆదివారం కావడంతో 10న బ్యాంకులో జమచేశాడని ఆన్‌లైన్ రికార్డులు చూపించారు.2021-22ఆర్థిక సంవత్సరం ఆడిట్ పూర్తయ్యాక సమగ్ర సమాచారం అందజేస్తామని తెలిపారు.సంఘంలో అన్ని కార్యకలాపాలు సవ్యంగానే కొనసాగుతున్నాయని ఎలాంటి అవకతవకలకు పాల్పడాల్సిన అవసరం తమకు లేదని స్పష్టం చేశారు.సంఘం అభివృద్ధికి అందరూ సహకరించాలని,తప్పుడు సమాచారంతో పాలకవర్గ,సిబ్బంది మనోభావాలు దెబ్బతింటాయని తెలిపారు.

# బెల్లం అమ్మకాలపై ఆబ్కారీ నియంత్రణ అనివార్యం

**వ్యవసాయోత్పత్తులైనా..,**
**మత్తుపానీయానికి ముడి పదార్థమే**
**తెలంగాణా హైకోర్టు సంచలన తీర్పు**





**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

రాష్ట్రంలో బెల్లం అమ్మకాలపై చాలాకాలంగా అనేక ధర్మసందేహాలు కొనసాగుతున్న విషయం తెలిసినదే. దీన్ని ముడిసరుకుగా వినియోగించుకుని..,గ్రామాల్లో కాపుసారా (గుడుంబా) విచ్చలవిడిగా తయారుచేస్తున్న నేపధ్యాన్ని కూడా కొత్తగా ప్రస్తావించక్కర్లేదు. ఆబ్కారీశాఖ నిరంతర దాడులు, బట్టీల ధ్వంసం, బాధ్యులపై కేసులు, ఇదంతా నడుస్తున్న చరిత్రే. ఈ క్రమంలో ఆ మధ్యన అంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉండగా, బెల్లం ఉత్పత్తిదారులు న్యాయస్థానాలనుంచి ఆర్డర్ పట్టుకొచ్చారు. దీన్ని నిషిద్ధ పదార్థంగా చూడరాదనీ, వ్యవసాయోత్పత్తిగా పరిగణించడం ద్వారా, రైతు ప్రయోజనాలను కాపాడాలనీ, దాని సారాంశం. ఆ తరువాత కొంతకాలం బెల్లం ఉత్పత్తిదారులు, వ్యాపారులకు, కాస్త వెసులుబాటు దొరికింది. అమ్మకాల దశలో ఆబ్కారీవారి దాడులకు కళ్ళెం పడింది. అధికారులు కూడా ఏమీ చేయలేని పరిస్థితి ఎదురైంది. ఇంతలో 2014లో తెలంగాణా ఏర్పాడ్డాక, కాపుసారాని అరికట్టేఉద్దేశ్యంతో, అక్రమ ఉత్పత్తిదారులను ఈ రొంపిలోనుంచి బయటపడేసి., వారికి ఏదో ఒక ఉపాధికల్పిస్తూ, కెసిఆర్ సర్కార్ ప్రత్యేక పధకాలు అమలుచేయడంతో, అప్పటినుంచీ పల్లెల్లో సారా కార్ఖానాల హడావిడి తగ్గింది. కాగా ఇప్పుడు ఆంధ్రా వ్యాపారులు కొందరు, తెలంగాణా భూభాగంలో "బెల్లం అమ్మకాలను" మొదలెట్టారు. మెల్లమెల్లగా సారా తయారీ కేంద్రాలుకూడా వెళ్ళూనుకుంటున్నట్లు తెలుస్తున్నది. తాజా పర్యవసానాలతో పాత వాదన తెరమీదికొస్తున్నది. ఇది వ్యవసాయోత్పత్తి అయినందున, తమ అమ్మకాలజోలికి ఎవ్వరూ రావద్దంటూ, ఆ ఆంధ్రా వాలాలు తలబిరుసు సమాధానాలిస్తున్నారు. దీంతో ఈ వ్యవహారంలోని లోతులను తెలుసుకునేందుకు ప్రభాతవార్త ప్రయత్నించగా..,అలాంటి పప్పులేవీ ఉడకవంటూ, సాక్షాత్తూ తెలంగాణా హైకోర్టు తీర్పులే చెప్పిన ఆసక్తికర అంశం వెలుగుచూసింది. అటు ఆబ్కారీ, వ్యాపారులు, బెల్లం ఉత్పత్తిదారులు, గుడుంబా తయారీ వారు, ఈ నాలుగు రంగాల వారికి ఈ వ్యాసం ఉపయుక్తంగా ఉంటుంది. అసలు నిజాలేంటో అందరూ తెలుసుకోవచ్చును.

వ్యవసాయోత్పత్తి అయినా..మత్తు పదార్థానికి ముడిసరుకే : తెలంగాణా హైకోర్టు ఈ తీర్పుకి సంబంధించి చాలా సుదీర నేపధ్యమున్నప్పటికీ..,తక్కువ సమాచారంతో ఎక్కువ విషయాన్ని చెప్పడానికి ప్రయత్నిస్తాం. జయగాయత్రి ట్రేడర్స్ (సిరిపుర్ కాగజ్‌నగర్) అనువారు రిట్‌పిటిషన్ నెంబర్: 27019/2017 ద్వారా ఆబ్కారీశాఖని ప్రతివాదులుగా చేరుస్తూ, తెలంగాణా హైకోర్టుని ఆశ్రయించారు. అన్నిరకాల లైసెన్స్‌లు ఉన్నప్పటికీ, తమ బెల్లం వ్యాపారానికి ఈ శాఖాధికారులు అడ్డుతగులుతున్నందున వారిని నియంత్రించాలని అందులో కోరారు. 11.08.2017న గౌరవ న్యాయస్థానం, ఈ రిట్‌ని డిస్పోజ్ చేస్తూ, కొన్ని మార్గదర్శకాలు ఇచ్చారు. పిటిషనర్‌కి నోటీస్‌లు ఇవ్వకుండా ఏవిధమైన చట్టవిరుద్ధ చర్యలు తీసుకోరాదని ఆదేశించారు. ఇది జరిగిన తరువాత 14.03.2018 తేదీన ఆ జయగాయత్రి ట్రేడర్స్ వారి వ్యాపార సముదాయం నుంచి ఆబ్కారీవారు దాడులు ద్వారా 16వేల146కిలోల తెల్లబెల్లం, 4900 కిలోల ఆలం ని సీజ్‌చేశారు. సీఓఆర్ నెంబర్ 60/2018 ( అండర్‌సెక్షన్ 7-ఎరెడ్‌విత్ సెక్షన్-8(ఈ)ఆప్‌ఎపి ప్రొహిబిషన్ ఏక్ట్-1995) ద్వారా ట్రేడర్‌మీద కేసు నమోదుచేశారు. దీంతో బాధిత వ్యాపారులు తిరిగి హైకోర్టుని ఆశ్రయిస్తూ, మళ్ళీ రిట్‌పిటిషన్ నెంబర్: 9471/2018 ఫైల్ చేశారు. పూర్వపు ఆదేశాలున్నా అందుకు విరుద్ధంగా అధికారులు తమ క్లయింట్‌ని వేధిస్తూ, బెల్లం అమ్మకాలపై ఎలాంటి నిషేధం లేకున్నా, కేసులు పెట్టి, ప్రాపర్టీ సీజ్‌చేసి ఇబ్బంది పెడుతున్నారంటూ, పిటిషనర్ తరఫున ప్రముఖ న్యాయవాది నందిగం కృష్ణారావు, చాలా గట్టిగా వాదించారు. ఈ దశలో ఆయన అనేక విలక్షణ వాదనలు కూడా వినిపించి, "క్వాష్" కోరారు.

ప్రభుత్వ తరఫు వాదనలిలా ఉన్నాయి :

కాగా ప్రభుత్వం కూడా వాదనలు చాలా బలంగా వినిపించింది. రూల్ 5 ఆఫ్ జియుఆర్(రెగ్యులేషన్ ఆఫ్ యూజ్) మీద తాము జయగాయత్రి ట్రేడర్స్ కి పలుమార్లు బెల్లం అమ్మకాలపై నోటీస్‌లిచ్చామని, వీరి నుంచి జాగరీ కొనుగోలు చేసిన వ్యక్తులనేకమంది గుడుంబా తయారీకి పాల్పడుతున్నారని, అదే అరక్‌ని తాము ల్యాబరేటరీల్లో పరీక్షలు జరిపించగా, అందులో ఈ బెల్లం అవశేషాలే ప్రధానంగా ఉన్నాయని, వ్యవసాయోత్పత్తులైనప్పటికీ, ఈ వినియోగం సమాజహితానికి గొడ్డలిపెట్టేనంటూ ప్రభుత్వ న్యాయవాది అనేక సైటేషన్లతో బెంచ్‌ముందు విజయవంతంగా వాదించారు.

**న్యాయమూర్తి తీర్పులో ఆబ్కారీకి పూర్తి స్వేచ్ఛ :**

ఇరువురి వాదనలు విన్న గౌరవనీయ జస్టిస్ యు.దుర్గాప్రసాదరావు బెంచ్ చాలా ఆసక్తికరమైన తీర్పు చెప్పింది. ఇంతకుముందు ఇదే వివాదమై గణేష్‌ట్రేడర్స్ వర్సెస్ కలెక్టర్ కరీంనగర్ కేసులో (ఇది సైటేషన్) జరిగిన ఆంశాన్ని న్యాయమూర్తి తొలుత ప్రస్తావించారు. సెక్షన్ 53-54 ఆబ్కారీఏక్ట్ ప్రకారం, గుడుంబాని అడ్డుకోవాలి ్సన ప్రాథమిక బాధ్యత ఆ శాఖమీద ఉన్నది. తద్వారా పౌరుల ఆరోగ్యాన్ని కూడా పరిరక్షించాలి. అందుకోసం ఆ అధికారులు ఎప్పుడైనా, ఎక్కడైనా, మత్తుపదార్థాల తయారీని నిర్మూలించేందుకు, అందుకు సహకరించే మెటీరియల్ ఏదైనా సీజ్ చేసేందుకు, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు అధికారమున్నందున, వీరి చర్యలను తప్పుపట్టే అవకాశం లేదని అభిప్రాయపడ్డారు. సెక్షన్-34ఆఫ్‌ఎపి ఎక్సయిజ్‌ఏక్ట్ ద్వారా అధికారులకు, ఎక్కడైనా తనిఖీలు చేసేవీలున్నదని, ఈ సందర్భంగా ఒక ఎక్సయిజే కాకుండా, "కోపవర్స్" అనేవి పోలీస్, జిల్లాకలెక్టర్, ఇతర కీలక అధికారులు ( సబ్‌ఇన్‌స్పెక్టర్ క్యాడర్‌కు తగ్గని) ఇందులో పాలుపంచుకునే అధికారం ఈసెక్షన్ దఖలుపరచబడిన విషయాన్ని ఇక్కడ గుర్తుచేశారు. ఇదే సందర్భంలో ఇంకో విలువైన విషయాన్ని కూడా ప్రస్తావించారు. మత్తుపదార్థాల నియంత్రణ వ్యవహారంలో "ప్రిపరేషన్ ఫర్ కమెటింగ్ అఫెన్స్ ఈజ్ నాట్ అఫెన్స్" అనే సూత్రం వర్తించదని బల్లగుద్ది చెప్పడం చాలా ఆసక్తికరఅంశం. ఫుల్‌బెంచ్ ఈ అభిప్రాయాన్ని వ్యక్తపరచిన విషయాన్ని కూడా మనం గమనించాలి. వాసూషయాఖ్ కేసులో భారత అత్యున్నతన్యాయస్థానం ఇచ్చిన తీర్పుని కూడా ఇక్కడ పొందుపరిచారు. "నిషేధిత మత్తు పదార్థాల తయారీలోని ముడిసరుకుల విక్రయాల అంశంలో సెక్షన్34(ఇ)రెడ్‌విత్ సెక్షన్ 13(ఎఫ్) ప్రకారం" హైకోర్టుల్లో ఎట్టిపరిస్థితుల్లోనూ సమర్థించుకోరాదని చెప్పిన దాన్ని కూడా న్యాయమూర్తి తాజా తీర్పులో ఉదహరించారు. అందువల్ల బెల్లం అమ్మకాలపై ఆబ్కారీ నమోదుచేసిన కేసును క్వాష్ చేయలేమని, రూల్ 5 ఆఫ్‌ది జియుఆర్(రెగ్యులేషన్ అఫ్ యూజ్) ఆర్డర్-1968 ద్వారా ట్రైల్‌కోర్టులు విధిగా పూర్తి విచారణ (ఫుల్‌ఫ్లెడ్జ్ ట్రయల్) జరిపి లీగల్ కంక్లూజన్‌కి రావాలంటూ..,తాజా పిటిషన్‌ని డిస్మిస్ చేశారు. దీనివల్ల మనకు తెలుస్తున్నదేమిటి ? వ్యవసాయోత్పత్తులంటూ విచ్చలవిడిగా జాగిరీ వ్యాపారాన్ని బరితెగించి చేయరాదనీ, ఆబ్కారీ అధికారులు ఎలాంటి న్యాయసంకటాలు లేకుండా స్వేఛ్ఛగా బెల్లం అమ్మకాలను అడ్డుకోవచ్చని, తద్వారా గుడుంబాని అరికట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే మహత్కార్యాన్ని నిర్విఘ్నంగా సాగించవచ్చనీ, అవగతమవుతున్నది కదా.

# భక్తి శ్రద్ధలతో దీపోత్సవ వేడుక

**-శివాలయాల్లో పోటెత్తిన భక్తజనం**



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**

కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని శివాలయాలన్నీ శివనామస్మరణలతో మార్మోగిపోయాయి..భక్తులు తెల్లవారు జామునుంచే శివాలయాలకు చేరుకుని ఒత్తులను వెలిగిస్తూ తమ మొక్కులను తీర్చుకున్నారు. శివుడికి ఎంతో ప్రీతికరమైన కార్తీక మాసంలో కార్తీక పౌర్ణమి వేల దీపాలను వెలిగించి తమ మొక్కులను తీర్చుకుంటారు. ఇదే క్రమంలో పట్టణంలోని మార్కెట్ శివాలయంతో పాటు, హరిహర క్షేత్రం, పలు శివాలాయాల్లో కార్తీక పౌర్ణమి వేడుకలు ఎంతో భక్తి శ్రద్దలతో నిర్వహించుకున్నారు. సోమవారంతో పాటు మంగళవారం ఉదయం సైతం భక్తులు అధిక సంఖ్యలో ఆలయాలకు చేరుకుని శివయ్య అనుగ్రహం కోసం ప్రత్యేకంగా అభిషేకాలు, అర్చనలను నిర్వహించడంతో పాటు దీపాలను వెలిగించారు. ఈ నేపథ్యంలో పట్టణంలోని మార్కెట్ శివాలయంకు భక్తులు పోటెత్తడంతో ఆలయం పూర్తిగా నిండిపోవడంతో కొద్ది సమయం వరకు భక్తులు ఆలయం బయటనే వేచిఉండాల్సిన పరిస్థితి నెలకొంది. అదే విధంగా ప్రతి యేటా కార్తీక పౌర్ణమి వేల పట్టణంలోని హరిహరక్షేత్రంలో నిర్వహించే సహస్ర దీపోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఇల్లెందు ఏఎంసీ ఛైర్మన్ బాణోత్ హరిసింగ్‌నాయక్, ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, వార్డు కౌన్సిలర్ కడకంచి పద్మ, కడకంచి వీరస్వామి, ఆలయ ఛైర్మన్ కొప్పురావూరి భాస్కర్‌రావు, గిన్నారపు రాజేశ్, పెద్దినేని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయంలో ఏర్పాటు చేసిన సహస్ర దీపోత్సవ వేడుకలకు వందలాదిగా భక్తులు వచ్చి దీపాలను వెలిగించారు.





## బంగారు పథకం సాధించిన బాలిక

**కరకగూడెం, ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం శ్రీరంగాపురం గ్రామానికి చెందిన గాందేర్ల నర్సింహారావు అనురాధ దంపతులకు కూతురు ఇల్లందు మండలం మామకన్ను గ్రామంలో గల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో 7వ తరగతి విద్యాభ్యాసం చేస్తున్న గాందేర్ల భావన మల్లిక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విశిష్టంగా ఏర్పాటు చేసిన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ సొసైటీ ఆధ్వర్యంలో కురవిలో మండలంలో జరిగిన క్రీడల్లో తన ప్రదర్శనకు ప్రతీకగా టేబుల్ టెన్నిస్‌లో బంగారు పథకం, బ్యాట్మెంటన్‌లో సిల్వర్ పథకాన్ని సాధించింది. ఈ చిన్నారిని గ్రామస్తులు హృదయ పూర్వకంగా అభినందించి, చదువుతో పాటు క్రీడ, డ్యాన్స్, సింగింగ్, సవారీ వంటి రంగాల్లో కూడా ప్రతిభను కనబరిచి నేటి తరం వారికి ఆదర్శంగా నిలవాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జాడి రామనాథం, కొండగోర్ల కోటేశ్వరరావు, కుమ్మరి సమ్మయ్య, బజార్, రామటెంకి జయబాబు, బాడిష పాపయ్య, రామచంద్రయ్య, యువకులు రమటెంకి పూర్ణచంద్రశేఖర్, కుమ్మరి కుమారస్వామి, గాందేర్ల జానకిరావు, రవీందర్, సమ్మయ్య, జాడి కృష్ణయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తే చెప్పులతో దాడులా..

-అహంకారంతో బూతు పురాణం
-వైఎస్ ఎంపిపిపై చర్యలు తీసుకోవాలి
-చిమ్మపూడిలో భయభ్రాంతులు
-పోలీస్ స్టేషన్‌లో లిఖితపూర్వక ఫిర్యాదు





**రఘునాథపాలెం, నవంబర్ 8ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో ఎన్నికైన ప్రజాప్రతినిధులు ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తే చెప్పులతో భౌతిక దాడులకు పాల్పడటం తీవ్రంగా పరిగణిస్తున్నామని డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్ తనపై జరిగిన దాడిని గర్హిస్తూ రఘునాథపాలెం పోలీస్ స్టేషన్‌లో మంగళవారం లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన సారాంశ వివరాలను పత్రికలకు విడుదల చేశారు. రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో వివిధ రకాల ప్రజా సమస్యలపై విద్యార్థులు, యువకులు పోరాడుతున్న క్రమంలో ప్రధాన సమస్యలను ప్రస్తావించినందుకు జీర్ణించుకోలేక అహంకారంతో చెప్పులతో దాడి చేసి బూతు పురాణం ఉపయోగించిన తీరును ఖండించారు. చిమ్మపూడి గ్రామానికి చెందిన మండల వైఎస్ ఎంపీపీ గుత్తా రవి తన మీద చెప్పుతో దాడికి పాల్పడ్డాడని, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రమేష్ ఫిర్యాదులో పేర్కొన్నారు. చిమ్మపూడిలో భయభ్రాంతులు సృష్టించే విధంగా రమేష్,గుత్తా రవి ఇరువురిది స్వగ్రామం కావడంతో గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పడానికి కృషి చేయాలని బాధితుడు రమేష్‌ను పరామర్శించిన అనంతరం సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. బాధ్యత కలిగిన రవిపై పోలీసులు కేసు నమోదు చేసి రమేష్‌కు న్యాయం చేసే వరకు అఖిలపక్షం తరుపున వెన్నంటే ఉంటామని మద్దతు పలికారు. గ్రామ శివారులో ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని అఖిలపక్ష నాయకులతో పాటు చింతల రమేష్ అక్కడికి వెళ్లిన నేపథ్యంలో ఇలాంటి దాడులకు పాల్ప డటం శోచనీయమని పేర్కొన్నారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వైఎస్ ఎంపీపీ వ్యవహరించిన తీరును చెప్పులతో భౌతిక దాడులకు పాల్పడిన ఘటన రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఖండించారు. అనంతరం పోలీసులకు అందజేసిన ఫిర్యాదు అనంతరం జరిగిన సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు దొంగల తిరుమలరావు, కాంగ్రెస్ నాయకులు జోనెబోయిన పాపయ్య, సిపిఐ కార్యదర్శి ప్రొద్దుటూరు వెంకటరెడ్డి,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు తుడుం ప్రవీణ్,డివైఎఫ్ఐ జిల్లా నాయకులు నవీన్,నరేష్,కెవిపిఎస్ జిల్లా నాయకులు బొట్ల సాగర్, గిరిజన సంఘం అధ్యక్షులు గుగులోత్ కుమార్, అఖిలపక్ష నాయకులు రావులపాటి నాగరాజు, ప్రసన్న, అల్లు వెంకటరెడ్డి, భద్రారెడ్డి, గోవర్ధన్, రాకేష్,నవీన్,వెంకటేష్,సందీప్,లింగయ్య, సాయిరాం పాల్గొన్నారు.

# అమరవీరుల ఆశయ సాధనకు పోరాటాలు

-ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి అశోక్



**రఘునాథపాలెం,నవంబర్ 8 ప్రభాతవార్త:** అమరుల ఆశయ సాధన కోసం పెద్ద ఎత్తున వర్గ పోరాటాలను తీవ్ర తరం చేయాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఖ మ్మం డివిజన్ కార్యదర్శి ఆవుల అశోక్ పిలుపు నిచ్చారు. రఘునాథపాలెం మండలం చెరువు కొమ్ముతండాలో మంగళవారం జరిగిన అమర వీరుల వర్ధంతి సభలో మాట్లాడుతూ 100 ఏండ్ల కమ్యూనిస్టు ఉద్యమంలో 50 ఏండ్ల విప్లవ ఉద్య మంలో సమ సమాజం కోసం ఎందరో అసువులు బాశారని గుర్తు చేశారు. ఈ క్రమంలో చంద్ర పుల్లారెడ్డి, రాయల సుభాష్‌చంద్రబోస్,డివి కృష్ణ, దొరన్న, ఎల్లన్న లాంటి ఉత్తమ కమ్యూనిస్టులు ప్రజా ఉద్యమాల కోసం ప్రాణాలను పణంగా పెట్టారని వివరించారు. మండల పార్టీ కార్యదర్శి ఆవుల మంగతాయి, నాయకులు రామనాథం, న రసయ్య, బాలు,శంకర్, తారా ఉన్నారు.

# 20న మున్నూరు కాపు వన సమారాధన



**ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి,ఖమ్మం:** ఖమ్మం జిల్లా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 20న కార్తీకమాస వన సమారాధన కార్యక్రమం నిర్వహించాలని సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం తీర్మానించింది. నగర శివారు ప్రకాష్‌నగర్‌లోని కాళ్ల రామారావు మామిడి తోటలో ఆదివారం ఉదయం 10.30 నుంచి కొనసాగే కార్యక్రమానికి కాపు సోదరులు పెద్ద ఎత్తున తరలిరావాలని సంఘం పిలుపునిచ్చింది. మంగళవారం స్థానిక బుర్హాన్‌పురంలో సంఘం జిల్లా అధ్యక్షులు పారా నాగేశ్వరరావు అధ్యక్షతన మున్నూరు కాపు సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపుల్లో ఐక్యమత్యం,రాజకీయ చైతన్యం,సేవాభావం పెంపొందించేందుకు వన భోజనాల కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు.రాష్ట్రంలో కాపు ఫెడరేషన్ ఏర్పాటు చేయడం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కాపులకు ప్రోత్సాహం అందించినట్లవుతుందని అన్నారు. ఫెడరేషన్ ఏర్పాటు కొరకు కాపు ప్రజాప్రతినిధులంతా ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు సీఎం కేసీఆర్ సహకారంతో ఇటీవలే కోకాపేటలో మున్నూరు కాపు ఆత్మ గౌరవ భవనానికి శంకుస్థాపన చేసుకున్నామని చెప్పారు. కాపుల అభివృద్ధికి టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే పెద్ద పీట వేస్తున్నారని వద్దిరాజు రవిచంద్ర గుర్తు చేశారు. ఈ సమావేశంలో కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకులగాంధీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ శెట్టి రంగారావు,సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్జేసీ కృష్ణ, నాయకులు మేకల బిక్షమయ్య,కె.విజయ్‌కుమార్,పసుపులేటి దేవేందర్,పసుపులేటి వెంకట్, రాపర్తి శరత్,శీలంశెట్టి వీరభద్రం,పొన్నం వెంకటేశ్వర్లు,ఉండిల గంగాధర్, ఆళ్ల కృష్ణ, మలిశెట్టి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణి కిడ్స్ క్షేత్ర పర్యటన

**విద్యావిభాగం ఖమ్మం, నవంబర్ 8 ప్రభాతవార్త:** విద్యా పర్యటనలో భాగంగా స్థానిక త్రివేణి పాఠశాల ప్రీ ప్రైమరీ విద్యార్థులు నగరంలోని రోటరీనగర్ మొక్కల నర్సరీని సందర్శించారని పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. క్షేత్ర పర్యటన ద్వారా పుస్తకాల ద్వారా పరిచయమైన విజ్ఞానం ప్రత్యక్షంగా సులభంగా అవగాహన అవుతుందని తెలిపారు. నర్సరీలోని వివిధ రకాల మొక్కల గురించి, వివిధ రకాల పూలు, వాటి రంగులను గురించి పిల్లలకు వివరించారు. ప్రత్యక్ష పర్యటనలో పిల్లలు చాలా ఉత్సాహంగా,పూబాలల



మాదిరి కేరింతలతో ఆనందించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి-కృష్ణవేణి పాఠశాలల అధిపతి వై.వెంకటేశ్వరరావు, సిఆర్‌వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీదేవి,క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ అకాడమిక్ ఇంచార్జ్ ముస్తఫా, ఐఐటి అకాడమిక్ ఇంచార్జ్ అశోక్,ట్రాన్స్‌పోర్ట్ ఇంచార్జ్ సందీప్,ఉపాధ్యాయ, ఉపాధ్యాయినిలు, విద్యార్థులు పాల్గొన్నారు.







# ప్రియదర్శినిలో ఓరియంటేషన్ కార్యక్రమం



**ఖమ్మం విద్యావిభాగం, నవంబర్ 8, ప్రభాతవార్త :** ప్రియదర్శిని మహిళల కళాశాలలో ఆప్ బధో దేశ్ కో బదో కార్యక్రమంపై మొదటి సంవత్సర విద్యార్థులకు 4రోజుల ఓరియంటేషన్ కార్యక్రమం మంగళవారం నిర్వ హించారు. లీడ్ ఇండియా ఫౌండేషన్ సహకారంతో సంయుక్తంగా నిర్వహిస్తున్నారు. నేటి యువతలో అబ్దుల్ కలాం స్ఫూర్తిని నింపేందుకు వారిని మానసికంగా, శారీరకంగా, సామాజికంగా, ఆధ్యాత్మికంగా తయారు చేసేందుకు లీడ్ ఇండియా పనిచేస్తుందని, యువతలో లక్ష్యాలను నైపుణానయలను అభివృద్ధి చేయడమే "ఆప్ బదో దేశ్ కో బదో" యొక్క ముఖ్య లక్షణం అని, డా॥ ఎన్‌బి సుదర్శన్ ఆచార్య, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చొరవతోనే లీడ్ ఇండియా ఫౌండేషన్ తాడూరి శ్రీనివాసచారి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డా॥ నవీన్‌బాబు మాట్లాడుతూ.... నేటి యువతలో సాంకేతిక, నైతిక నీతిని పెంచడమే ఈ ఫౌండేషన్ యొక్క ముఖ్య లక్షణం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా॥య బి గోపాల్, హెచ్‌వోడిలు నర్సింహరావు, రమేష్, కుమారస్వామి, సతీష్, డా॥ పి విజయలక్ష్మి, అధ్యాపకులు, సాంస్కృతిక ఇన్‌చార్జ్ ప్రసాద్, బీసీఏ ఇన్‌చార్జ్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు భోజన సదుపాయం



**స్తంభాద్రి,నవంబర్ 8 ప్రభాతవార్త:** నిరుపేదలకు మాతృభూమి సేవా సొసైటీ, వాసవి మహిళా సొసైటీ సహకారంతో రోడ్డు పక్కన నివసిస్తున్న నిరుపేదలకు భోజన సదుపాయం కల్పించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు రామకృష్ణ, సెక్రటరీ తారకరామ్, నిర్వా హకులు జ్యోతిరెడ్డి, పుష్ప, రమ, రాజు, నవ్య, సన పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్జేసీ కృష్ణ జన్మదిన వేడుకలు



**ఖమ్మం విద్యావిబాగం, నవంబర్ 8, ప్రభాతవార్త :** విద్యావేత్త, ఎస్‌బిఐటీ, ఆర్జేసి విద్యా సంస్థల అధినేత, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ జన్మదిన వేడుకలు మంగళవారం ఆయా విద్యాసంస్థలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులు ఆయనతో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల బాధ్యులు కూడా ఆయనతో కేక్ కట్ చేయించి శుభాకాంఓలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి రాజ్‌కుమార్, ఆర్‌జేసీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం శివకుమార్, ఆయా కళాశాలల వైస్ ప్రిన్సిపాల్స్ గంధం శ్రీనివాసరావు, ఎ లింగయ్య, ఎస్‌బిఐటీ కళాశాల అకాడమిక్ డైరెక్టర్ ఏవివి శివప్రసాద్, సుభాష్, చందర్, జి ప్రవీణ్, ఆర్‌జెసి కళాశాల సైన్స్ ఇన్‌చార్జ్ ఉపేందర్, లక్ష్మీపతి, ఆయా కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# మణుగూరు మున్సిపాలిటీని తక్షణమే రద్దు చేయాలి

**ఆదివాసీ సేవా జిల్లా కో-కన్వీనర్ జ్యోతి బసు**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్8:*
రాజ్యాంగ వ్యతిరేకంగా కొనసాగుతున్న మణుగూరు మున్సిపాలిటీని తక్షణమే రద్దు చేయాలని ఆదివాసీ సేవా జిల్లా కో కన్వీనర్ జ్యోతిబసు అన్నారు. ఆయన మంగళవారం ఆదివాసీ సేవా సంఘం కార్యాలయంలో జరిగిన ఆ సంఘం అత్యవసర సమావేశంలో పాల్గొని మాట్లాడారు. షెడ్యూల్ ప్రాంతాల్లో గల మున్సిపాలిటీల పైన ముఖ్యంగా మణుగూరు మున్సిపాలిటీని గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని పలు దఫాలుగా ఉన్నతాధికారులకు, ప్రజాప్రతినిధులకు తమ సంఘం ఆధ్వర్యంలో అభ్యర్ధించినప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదని అన్నారు. మున్సిపాలిటీలో ఉపాధి లేక అనేక మంది ఇబ్బందులు పడుతున్నారని, ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలంటే మున్సిపాలిటీ వలన చేయలేకపోతున్నారన్నారు. మున్సిపాలిటీకి పాలక వర్గం లేక ఇష్టంవచ్చినట్లు పన్నులు వసూళ్లు చేస్తున్నారని, అభివృద్ధి పనుల్లో కూడా నాణ్యత లోపించిందన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మున్సిపాలిటీ రద్దు చేసి గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో గన్నెబోయిన ముత్తయ్య, పూనెం నాగరాజు, బండారు కృష్ణ, బండారు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

*మణుగూరు రూరల్,నవంబర్ 08 ప్రభాతవార్త :*
మణుగూరు మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఆదేశాల మేరకు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పికినాకి నవీన్ అధ్యక్షతన మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పినపాక నియోజకవర్గ ఇంచార్జీ చందా సంతోష్ కుమార్ హజరై మాట్లాడారు. మునుగోడు ఎన్నికల్లో టీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేశాయన్నారు. రాబోయే రోజుల్లో ప్రజాస్వామ్యాన్ని బతికించాలంటే కాంగ్రెస్ పార్టీని బలపర్చాలన్నారు. పార్టీ మండల అధ్యక్షులు పికినాకి నవీన్ మాట్లాడుతూ... కార్యకర్తలకు వెన్నంటే ఉంటూ వారి మనోధైర్యాన్ని పెంచుతూ అందరిలో జోష్ నింపుతున్న రేవంత్‌రెడ్డి ఆయురారోగ్యాలతో జీవించాలని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాష్ట్రంలో అదికారంలోకి తీసుకురావాలని, రాబోయే ఎన్నికల్లో పినపాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాదిస్తుందని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీరం సుధాకర్ రెడ్డి, కాటబోయిన నాగేశ్వరరావు, కూరపాటి సౌజన్య, సాంబశివరావు, కొత్తపల్లి సత్యనారాయణ, రత్నం, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్ము నాగేంద్రబాబు, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

## ఘనంగా రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

*అశ్వాపురం,నవంబర్08,ప్రభాతవార్త.*



టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం మండల కాంగ్రెస్ పారీ ్ట నాయకులు ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలోని టాటా ఏస్ యూనియన్ అడ్డాలో పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి,మండల అధ్యక్షులు ఒరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి,టపాసులు కాల్చారు.ఈ సందర్భంగా కేశవరెడ్డి మాట్లాడుతూ నాయకత్వానికి సరికొత్త నిర్వచనం చెపుతున్న రేవంత్‌రెడ్డి తెలంగాణాకు కాబోయే ముఖ్యమంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో టాటా ఏస్ యూనియన్ నాయకులు పున్నారెడ్డి, క్రాంతి, చారి, అరవింద్,శేషగిరి,సాగర్,రాంబాబు,యూత్ కాంగ్రెస్ నాయకులు బొల్లినేని సురేష్,మల్లెం కరుణ్‌కుమార్,గజ్జి మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

*కరకగూడెం,ప్రభాతవార్త:*
మండల కేంద్రంలో కరకగూడెం కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఆద్వర్యంలో ఆయన నివాసంలో సోమవారం ఎనుముల రేవంత్‌రెడ్డి టీపీసీసీ అధ్యక్షులు 53వ పుట్టిన రోజు కార్యక్రమాన్ని కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కార్యకర్తల వెన్నంటే ఉంటూ వారి మనోధైర్యాన్ని పెంచుతూ అందరిలో జోష్ నింపుతున్న రేవంత్ రెడ్డి ఆయురాగ్యాలతో ఉండాని అన్నారు.అనంతరం ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పండ్లు,బ్రడ్ పంపిణీ చేశారు..ఈ కార్యక్రమంలో మండల యువజన అధ్యక్షులు కునుసోత్ సాగర్,బైరెశెట్టి రామారవు,షేక్ రఫి తధితరులు పాల్గొన్నారు.



## సింగరేణి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్8:*




సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సింగరేణి సేవా సమితి, సింగరేణి వైద్య విభాగం సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా కొత్తకొండాపురం గ్రామం కమ్యూనిటీ హాల్ నందు హెల్త్ క్యాంపు నిర్వహించారు. అనంతరం కొత్తకొండాపురం, కొమ్ముగూడెం, అన్నారం, శాంతినగర్, బెస్తగూడెం గ్రామస్తులకు సింగరేణి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల ప్రజలకు మొక్కలు అందజేశారు. ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, మణుగూరు ఓసీ పీవో బి.శ్రీనివాసాచారి, రాజేశ్వర్‌రావు, శ్రీనివాసరావు, డాక్టర్ శేషగిరిరావు, అవినాష్, నరేష్, నాసర్ పాషా, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగుల ఆర్థిక సహాయం

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్8:*
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-2 మేయింటినెన్స్ ఉద్యోగులు యువకుడి వైద్యానికి రూ.30 వేలు ఆర్థిక సహాయం బేస్ వర్కుషాపు ఇంచార్జి దాసరి రాజశేఖర్ చేతుల మీదుగా అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న శివలింగాపురం గ్రామానికి చెందిన వై.శేషకుమార్ వైద్య ఖర్చుల నిమిత్తం సింగరేణి ఉద్యోగులు ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. వి.రాజారావు, అబ్దుల్‌రావూప్, జీవరత్నం, నారాయణ, నవీన్, శ్రీనివాసరావు, రాజేశ్వర్‌రావు, నరేష్, వర్మ, ప్రసాద్, రాంనర్సయ్య, నర్సింహారావు, శ్రీనివాస్, గోపి, సుధాకర్, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కుల సంఘాన్ని అడ్డుపెట్టుకుని అక్రమ వసూళ్లు

**మణుగూరు మండల టీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు సకిని బాబురావు**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్8:*
పినపాక నియోజకవర్గంలో కుల సంఘాన్ని, ఏజెన్సీ చట్టాలను అడ్డుపెట్టుకుని అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న అల్లెం కోటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మణుగూరు మండల టీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు సకిని బాబురావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరులో జరిగిన ఆ పార్టీ ఎస్టీ సెల్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కుల సంఘాన్ని అడ్డుపెట్టుకుని అక్రమ దందాలు చేస్తున్నాడని ఆరోపించారు. కొత్తగా బోరు వేసినా, ఇళ్లు కట్టుకున్న ఏజెన్సీ చట్టాల పేరుతో ఇంటి యాజమానులను బెదిరిస్తున్నాడని అన్నారు. ఇప్పటికే పోలీసు స్టేషన్‌లో కొంత మంది అతనిపై ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పినపాక నియోజకవర్గ టీఆర్ఎస్ పార్టీ ఎస్టీ విభాగం యువజన ప్రధాన కార్యదర్శి బానోత్ రమేష్, ఎస్టీ సెల్ మండల నాయకులు బర్మావత్ నర్సింహారావు, ఊకే సతీష్, మందారి సతీష్, వర్సా ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

*పినపాక ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆ పార్టీ అధ్యక్షుడు గొడిశాల రామనాథం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బయ్యారం ఎక్స్ రోడులో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలు, సీనియర్ నాయుకులు, మండల నాయకులు పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి మిఠాయిలను పంచారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేసిన సేవ కార్యక్రమలలో భాగంగా సీతంపేట గ్రామానికి చెందిన మటూరి లక్ష్మీ ఇటీవల అనారోగ్య కారణంగా మృతి చెందగా మృతురాలి, కుటుంబానికి 25 కేజీల బియ్యం అందజేశారు. అనంతరం రామనాదం మాట్లాడుతూ.. భవిష్యత్తులో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడం ఖాయమని అన్నారు. మండల నాయకులు జాడి రాంబాబు, కొండేరు పుల్లయ్య, కొంబత్తిని శ్రీనివాసరావు, మదర్ సాహెబ్, ఎమ్‌డి భాషీర్, కొమరం రమేష్, పునెం వెంకటేష్, పాయం సమ్మక్క, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మంచినీటి ఎద్దడిని తీర్చడం కోసమే పైపులైన్ ఏర్పాటు



మహబూబాబాద్ నెట్‌వర్క్ సెంటర్, నవంబర్ 08, (ప్రభాతవార్త):

ప్రజలకు త్రాగునీటి ఎద్దడి రాకుండా ఉండేందుకే మంచినీటి పైపులైన్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో 11, 32 నూతన మంచినీటి పైపులైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే రోడ్డు సమీపాన ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను వేరోచోటకు మార్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎండి. ఫరీద్, వార్డు కౌన్సిలర్లు కర్నాపు పద్మ, గుగులోతు బాలునాయక్, బి. ఉపేందర్, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులున్నారు.

## దేశాన్ని కార్పోరేట్ శక్తులకు దోచిపెడుతున్న మోడీ ప్రభుత్వం



మహబూబాబాద్, నవంబర్ 08, (ప్రభాతవార్త):

వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికుల హక్కులను కేంద్రంలోని బీజెపి నరేంద్రమోడి ప్రభుత్వం కాలరాస్తూ దేశ సంపదను కార్పోరేట్ శక్తులైన అదానీ, అంబానీలకు దోచిపెడుతున్నారని సీఐటియు జాతీయ అధ్యక్షులు సుఖ్‌బీర్‌సింగ్ అన్నారు. మంగళవారం మహబూబాబాద్



జిల్లాకేంద్రంలోని రాజగోపాల్ ప్రాంగణంలో తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ టీబీసీడబ్ల్యూఎఫ్(సీఐటీయూ) సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర మూడో మహాసభలను నిర్వహించారు. ముందుగా గాంధీపార్కు నుండి ఫాతిమా హైస్కూల్ సమీపాన ఏర్పాటు చేసిన సభ ప్రాంగణానికి కార్మిక లోకం ఎర్రజెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. భారీ ఎత్తున కార్మికులు, కళాకారులు, మహిళలు ఆటపాటలతో ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం వంగూరి రాములు అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పాలనలో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కరోనా సమయంలో కేంద్రంలోని బీజెపి ప్రభుత్వం ప్రజల ప్రాణాలను గాలికి వదిలివేసిందన్నారు. సోషలిస్టు దేశాలు, క్యూబాలాంటి దేశాలలో ప్రతిష్టాత్మకంగా కరోనాను ఎదుర్కొని ప్రజల ప్రాణాలను కాపాడుతున్నారని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న నిర్ణయాల విధానాల వలన కార్మిక రంగం కుదేలవుతుందని కేంద్రప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ఇప్పటికే ప్రైవేటీకరణ చేసి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. మోడి ప్రభుత్వం పెట్టుబడిదారి విధానానికి అనుకూలంగా ఉంటుందని గతంలో అనేక పోరాటాల ఫలితంగా 1926న కేంద్ర సమగ్ర చట్టాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ పాత్ర దేశంలో ప్రతిఒక్కరికి తెలుసునన్నారు. కార్మిక కుటుంబాలకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని హక్కుల పరిష్కారం కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సభలో సాయిబాబు, పాలడుగు భాస్కర్, రత్నాకరం కోటం రాజు, మధు, కుంట ఉపేందర్, ఆకుల రాజు, శంకర్‌మేస్త్రి, సూర్నపు సోమయ్య, శ్రీశైలం, కోటేశ్వర్‌రావు, శ్రీనివాస్, రఘు, రాంమోహన్, ఉప్పలయ్య తదితరులున్నారు.

## ఘనంగా రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు



ఇల్లెందు టౌన్, (ప్రభాతవార్త):

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఇల్లెందు పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రేవంత్‌రెడ్డి జన్మదిన కేక్‌ను కట్‌చేసి సంబురాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్‌కోరి, ప్రధాన కార్యదర్శి జాఫర్, ఉపాధ్యక్షులు ఐజాక్, శంకర్ తదితరులు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పేర్కొన్నారు. భవిష్యత్తులో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, మసూద్, నాగరాజు, జీవి భద్రం, జగన్నాథం, తోట వెంకటేశ్వర్లు, వెంకట్‌నారాయణ, ఇబ్రహీం, చెంచమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురునానక్ జయంతి



ఇల్లెందు టౌన్, (ప్రభాతవార్త):

పట్టణంలోని ఎల్బీఎస్ నగర్‌లోగల తిల్సితియా పూనంసింగ్ నివాసంలో గాయత్రి పరివార్ యుగ్ నిర్మాణ్ మిషన్ జిల్లా సమన్వయకర్త సతీశ్‌ఖండేల్వాల్ ఆధ్వర్యంలో గురునానక్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురునానక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బస్తీలో మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గురునానక్ చరిత్ర, ప్రముఖ సంఘటనలను గురించి వివరించారు. ఈకార్యక్రమంలో పూనమ్‌సింగ్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## అరుణోదయ సాంస్కృతిక మహాసభలను జయప్రదం చేయండి



ఇల్లెందు అర్బన్, (ప్రభాతవార్త):

అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తెలంగాణ రాష్ట్ర ఆరవ మహాసభను జయప్రదం చేయాలని అరుణోదయ జిల్లా నాయకులు ఎట్టి నర్సింహారావు, ప్రధాన కార్యదర్శి కె.సారంగపాణి విజ్ఞప్తి చేశారు. మంగళవారం మహాసభలకు సంబంధించి ప్రచార పోస్టర్లను పోలారంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తెలంగాణ రాష్ట్ర ఆరో మహాసభ ఈ నెల 19, 20 తేదీన మహబూబాబాద్‌లో జరుగుతున్నాయని ఈ మహాసభలను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. జిల్లాలోని కళాకారులు, కళాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాణిక్యారం, పోలారం, పోచారం, బోయితండా సర్పంచులు, అరుణోదయ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, కళాకారులు పాల్గొన్నారు.




## మామిడి తోటను పరిశీలించిన ఏఎంసీ చైర్మన్



ఇల్లెందు, (ప్రభాతవార్త):

ఇల్లెందు పట్టణానికి సమీపంలో ఉన్న మామిడి తోటలోని చెట్లను నరికిన విషయం విధితమే. ఆ తోటను మంగళవారం ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్ పరిశీలించారు. ఈ భూమిపై వివాదం ఉంది. దీనిపై ఇప్పటికే జిల్లా కలెక్టర్, తహసిల్దార్లకు ఫిర్యాదు చేశారు. దీనిపై కలెక్టర్ ఇప్పటికే విచారణ చేయాలని రెవిన్యూ అధికారులకు ఆదేశించారు. ఈ భూమి మీద వివాదం కరపత్రాల వరకు వెళ్లింది. కలెక్టర్ ఆదేశించి ఉంది, సర్వే చేసి వివాదం పరిష్కరించాల్సి ఉంది. విచారణ చేపట్టే సమయంలో కొంత మంది తమదని, వారు మామిడి చెట్లను దుర్మార్గం నరికారు. ఇచ్చిన పిర్యాదు విచారణ పూర్తికాక ముందే ఇలా చేయడం మంచిపద్దతి కాదన్నారు. వ్యక్తిగత కక్షలతో ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడటం సరికాదన్నారు. మూడేళ్లపాటు పెంచుకున్న చెట్లను నరికి తీవ్ర నష్టం కలిగించారని, అలాంటి చర్యలకు పాల్పడొద్దని, ఈ సంఘటనపై ఎలాంటి వ్యక్తులైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట టీఆర్ఎస్ నాయకులు సిలివేరు సత్యనారాయణ, జేకే శ్రీనివాస్, పరుచూరి వెంకటేశ్వరరావు, మేకల శ్యామ్, ఎంటెక్ మహేందర్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు టెటనస్ డిప్తీరియా టీకాలు



టేకులపల్లి (ఇల్లెందు), (ప్రభాతవార్త):

10 నుంచి 16 ఏళ్ల వయసున్న పిల్లలకు ధనుర్వాతం, కంఠవాపు వ్యాధులకు జిల్లా కలెక్టర్ ఆదేశంతో ఈనెల 19 వరకు టెటనస్ డిప్తీరియా టీకాలు వేసే కార్యక్రమం టేకులపల్లి మండలంలో ముమ్మరంగా కొనసాగుతుంది. దానిలో భాగంగా కోయగూడెం గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూ ఈ వయస్సు పిల్లల్లో ఈ టీకాలు వేయడం ద్వారా ఆ వ్యాధులకు వ్యాధి నిరోధక శక్తి పెంపొంది భవిష్యత్తులో ఆ వ్యాధులు రాకుండా కాపాడుకోవడం కోసం ఈ ప్రత్యేక టీకాల కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సీతమ్మ, సూపర్‌వైజర్లు వీసం శకుంతల, గుజ్జ విజయ, పోరండ్ల శ్రీనివాస్, నాగుబండి వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

## టేకులపల్లిలో చంద్రగ్రహణం తీరు

ఇల్లెందు, (ప్రభాతవార్త):



టేకులపల్లిలో మంగళవారం సాయంత్రం 6.15 గంటలకు చంద్రగ్రహణం కనిపించింది. మరికొన్ని నిమిషాల్లో పూర్తిగా గ్రహణం వీడిపోయే దశలో ఉన్నతీరు చూపరుల్ని ఆకట్టుకుంది. ఈ గ్రహణం చూపరుల్ని ఆకట్టుకుంది. ఇప్పటికే ఉదయం నుంచి నియోజకవర్గంలోని పలు దేవాలయాలను గ్రహణం కారణంగా మూసివేశారు. కార్తీక పౌర్ణమి పూజల్ని సోమవారం జరుపుకున్నారు. గ్రహణం గడియలు రాకపోవడంతో మంగళవారం ఉదయం ఎనిమిదిన్నర గంటల వరకు కార్తీక పౌర్ణమి సందర్భంగా పుట్టల్లో పాలను కొందరు భక్తులు పోయగా, పలు దేవాలయాల్లో దీపాలను వెలిగించారు. సాయంత్రం పూజలు గ్రహణం కారణంగా లేకపోవడంతో సోమ, మంగళవారాల్లో ఉదయం పూజలు చేశారు. చంద్రగ్రహణం ఈ ప్రాంత ప్రజలను కనువిందు చేసింది.

# పాఠశాలల్లో ఇక పర్యవేక్షణ పటిష్టం!!

### జిల్లా వ్యాప్తంగా 30 బృందాలు
### త్వరలో షెడ్యూల్ ఖరారు

అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త:

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పర్యవేక్షణ ఇక పటిష్టం కానున్నది. గత రెండు సంవత్సరాలుగా కరోనా మహమ్మారితో అరకొరగా సాగిన పాఠశాలలు ఈ విద్యా సంవత్సరమే పూర్తిస్థాయిలో బడులు నిర్వహింపబడుతుండగా విద్యార్థులు ఇప్పుడిప్పుడే గాడిన పడుతున్నారు. ఈ తరుణంలో ప్రభుత్వం వర్షాల పేరుతో సెలవులు ఎక్కువగా ఇవ్వడం, ఉపాధ్యాయులు తమకున్న హక్కులతో సెలువులు వినియోగించుకోవడం, పర్యవేక్షణ తక్కువస్థాయిగా ఉన్నచోట ఉపాధ్యాయులు డుమ్మా కొట్టడం వంటివి అక్కడక్కడ కనబడుతుండటంతో విద్యార్థుల ప్రమాణాలు ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న తొలిమెట్టు కార్యక్రమాన్ని పగడ్భంధీగా నిర్వహించి అమలు చేస్తేనే 2025 నాటికి పూర్తి విద్యాప్రమాణాలను సాధించగలుగుతారు. అంతేగాక తెలంగాణ రాష్ట్రం విద్యాస్థాయిలో మిగతా రాష్ట్రాలకంటే వెనుకబడి ఉందని ఈ మధ్య నిర్వహించిన ప్రామాణిక సూచి తెలియజేసింది. దీంతో రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తున్న సమావేశాల్లో డిఇఓలకు తగిన సూచనలు అదికారులు ఇస్తూనే ఉన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పాఠశాలల నిర్వహణ సక్రమంగా సాగి విద్యార్థుల్లో విద్యా సామర్థ్యాలను పెంపొందించే లక్ష్యంతో జిల్లా విద్యాశాఖ కసరత్తు ప్రారంభించింది. విద్యావ్యవస్థలో మన జిల్లా ముందంజలో ఉన్నప్పటికి ఆశించిన స్థాయిలో విద్యార్థుల విద్యాప్రమాణాలు పెంపొందించుటకు తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు మానిటరింగ్ అవసరమని భావించి ప్రతీ మండలంలో ముమ్మరంగా పర్యటించి ప్రభుత్వ బడులను మానిటరింగ్ చేయనున్నారు. విద్యార్థుల అచీవ్‌మెంట్‌ను ఎప్పటికప్పుడు యాప్ ద్వారా అప్‌లోడ్ చేసి పై అదికారులకు పంపించనున్నారు. ప్రతీ తరగతి గదిలో బోధన జరుగుతున్న తీరు, భోధనాభ్యస సామగ్రి ఉపయోగిస్తున్న తీరు, విద్యార్థిని నిరంతరం మూల్యాంకనం చేసే విదానాన్ని తెలుసుకోవడంతో పాటు ఉపాధ్యాయుల వార్షిక, పాఠ్య ప్రణాళికలు, పిరియడ్ ప్రణాళికలు, టీచర్ డైరీలు వంటివి పరిశీలించి తగిన సూచనలు చేయనున్నారు. ఉపాధ్యాయుడు ఎన్నిరోజులు సెలవులు వాడుకున్నది, పనిచేసిన దినాల్లో బోధించిన తరగతులు ఎన్ని, విద్యార్థులలో రాబట్టిన సామర్థ్యాలు ఏమిటి అనేది పరిశీలించనున్నారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా 30 బృందాలతో పాటు మండల స్థాయి మానటరింగ్ టీమ్‌లతో కలిసి పర్యవేక్షించనున్నారు. పాఠశాల స్థాయినుండి రాష్ట్ర స్థాయి వరకూ అనునిత్యం అనుసంధానం చేయాల్సిన అనేక అంశాల పరిశీలనతో పాటు పాఠశాలల్లో నిర్వహించాల్సిన రికార్డులు, వాటి అమలు పనితీరు, మద్యాహ్నాభోజన పథకం అమలు, మన ఊరు-మనబడి పనులపై కూడా ఈ బృందాలు పరిశీలిస్తాయి. అంతేగాక మండల విద్యా వనరుల కేంద్రంలో ఆధార్ నమోదు పనితీరు, కాంప్లెక్స్ స్థాయి రికార్డుల నిర్వహణ వంటివి కూడా పరిశీలించనున్నారు. పాఠశాలల పర్యవేక్షణ పటిష్టం కానున్న నేపధ్యంలో విద్యార్థుల ప్రగతి సామర్థ్యాల పెంపుతో పాటు పాఠశాలల నిర్వహణ మెరుగుపడనుంది.




## వాసవి ఆలయ తలుపులు మూసివేత

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 8 ప్రభాతవార్త:



మండల కేంద్రం అశ్వారావుపేటలో గల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయాన్ని చంద్రగ్రహణం పురస్కరించుకొని మంగళవారం ఉదయం ఆలయ తలుపులు మూసి వేయడం జరిగింది. చంద్ర గ్రహణం మద్యాహ్నాం 2.30న ప్రారంభమై సాయంత్రం వరకూ ఉన్నందున ఉదయం 9గంటలకు ఆలయ తలుపులు మూసి వేయడం జరిగిందని దేవస్థాన కమిటి అధ్యక్షులు ముత్తా సుమాకర్ తెలిపారు. బుధవారం యదావిధిగా ఆలయంలో పూజా కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు.

## దినసరి కార్మికుల సమ్మెకు బిజెపి మద్దతు



దమ్మపేట, నవంబర్ 8 ప్రభాతవార్త:

పలు డిమాండ్‌ల సాధనకై గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో పనిచేస్తున్న దినసరి కార్మికులు స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా సమ్మె చేస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం సమ్మె శిబిరాన్ని బిజెపి నాయకులు పరామర్శించి మద్దతు తెలిపి సమ్మెలో కూర్చొన్నారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు దారా నాగేశ్వరావు మాట్లాడుతూ అనేక ఏళ్ళుగా పనిచేస్తున్న దినసరి ఉద్యోగులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. తెలంగాణ రాకముందు కాంట్రాక్ట్ పద్దతే ఉండదని చెప్పి ఇప్పుడు మోసం చేశారని అన్నారు. దినసరి కార్మికుల న్యాయమైన డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి ఉడతనేని విశ్వేశ్వరావు, ముసుకు రమేష్, బాలాజీ, చిలక నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## అమరులు నడిచిన మార్గంలో పయనించాలి



దమ్మపేట, నవంబర్ 8 ప్రభాతవార్త:

సమసమాజం కోసం ప్రాణాలర్పించిన అమరులు నడిచిన మార్గంలో పయనించాలని సిపిఐఎంఎల్ ప్రజాపంధా పాల్వంచ డివిజన్ కార్యదర్శి అమర్లపూడి రాము పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని జమేదార్ బంజరలో సిపిఐఎంఎల్ ప్రజాపంధా ఆధ్వర్యంలో భూమి కోసం, భుక్తి కోసం పోరాడి ప్రాణాలర్పించిన పోట్ల రామనర్సయ్య, బత్తుల వెంకటేశ్వరావు, రాయల సుభాష్ చంద్ర బోస్, డివి కృష్ణ తదితర అమర వీరుల సభను నిర్వహించారు. దోపిడి వ్యవస్త మార్పుకై, సమ సమాజ స్థాపనకై ప్రజలకోసం తమ విలువైన ప్రాణాలర్పించిన అమరవీరుల ఆశయాలను సాధించుటకు జరుగుతున్న కార్మిక వర్గ పోరాటాలలో ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సభలో కుంజా కాంతారావు, సున్నం జగన్, కోర్స శ్రీను, సుమ, లక్ష్మి, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు



కామేపల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త:

కామేపల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షులు, రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేడుకలను కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు భూక్యా లాలునాయక్, ఉప సర్పంచ్ అజ్మీర అర్జున్, సీనియర్ నాయకులు కొర్ర రాములు, బండి నర్సింహాగౌడ్, కాలంగి చలమయ్య, యన్నమాల డానియల్‌లు కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. రేవంత్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాజీ సర్పంచ్ కొర్ర ద్వాలి, యన్నమాల సుశీల, భూక్యా శౌరి, భూక్యా సీతారాములు, ఆర్కేపురం ఉప సర్పంచ్ అజ్మీర లక్ష్మణ్, రామకృష్ణాపురం గ్రామ శాఖ అధ్యక్షులు గండు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సహస్ర దీపోత్సవం

కామేపల్లి, నవంబరు 8 ప్రభాతవార్త:



కామేపల్లిలో వైభవంగా సహస్ర దీపోత్సవం నిర్వహించారు. కార్తీక మాసం పౌర్ణమి సందర్భంగా సాంప్రదాయ బద్దంగా అత్యంత భక్తి శ్రద్ధలతో భక్తులు, గ్రామస్తులు దీపోత్సవం నిర్వహించారు. కామేపల్లి బాలత్రిపుర సుందరి ఇష్టకామేశ్వరి స్వామి దేవాలయంలో 1008 సహస్ర దీపాలంకరణ చేశారు. భక్తులు విశేషంగా హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు ఆరు గంటలకే ఆలయ ప్రాంగణంకు చేరుకుని దీపాలను వెలిగించే పనిలో నిమగ్నం అయ్యారు. హరినామ స్మరణతో మండల కేంద్రం మారుమోగిపోయింది. ఆధ్యాత్మిక చింతన నెలకొంది. అవధూతేంద్ర భక్తమండలి భజన కార్యక్రమాలను నిర్వహించింది. ఈ వేడుకలలో గొట్టుపర్తి శివాజీ, నాగభూషణం, మహంకాళి రామనరసింహాం, కోటగిరి రాము, నాగుబండి హనుమంతరావు, పెరుగు సైదులు, కె. నాగయ్య, నాగేశ్వరావు, గాదె నాగయ్య, కృష్ణ, పూజల శివకృష్ణ, మహిళలు, విరివిగా పాల్గొన్నారు.



## విద్యార్థినిలకు టిడి వ్యాక్సిన్



దమ్మపేట, నవంబర్ 8 ప్రభాతవార్త:

మండల పరిధిలోని గొల్లగూడెం ఆశ్రమ పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు మంగళవారం టిడి(టెటనస్, డిఫ్తీరియా) వ్యాక్సిన్ వేయడం జరిగింది. విద్యార్థులకు కోరింత దగ్గు, దనుర్వాతం, కంఠవాపు వ్యాధులు రాకుండా ఉండేందుకు గాను ముందస్తుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన టిడి వ్యాక్సిన్‌ను విద్యార్థులకు వేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం విజయలక్ష్మి, వార్డెన్ నాగమణి, ఎఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న



కామేపల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త:

అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని కామేపల్లి మండలం తాళ్ళగూడెం ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య అన్నారు. టీపీసీసీ అధ్యక్షులు, మల్కాజ్‌గిరి ఎంపీ ఎనుమల రేవంత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా అన్నం సేవా ఫౌండేషన్ అనాధాశ్రమంలో టీం రేవంత్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో లక్ష్మయ్య పాల్గొన్నారు. రేవంత్ నిండు నూరేళ్ళు జీవించాలని, కాంగ్రెస్ పార్టీ రానున్న ఎన్నికలలో రేవంత్‌రెడ్డి సారధ్యంలో రాష్ట్రంలో అధికారంలోకి రావడం తధ్యమన్నారు. టీం రేవంత్ జిల్లా సభ్యులు, సర్పంచ్ కేతినేని వేణు, చల్లగుండ్ల సాయితేజ, దరావత్ ఆనంద్‌కుమార్, నంబూరి నరేష్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు మిక్కిలినేని నరేంద్ర, వడ్డెబోయిన నర్సింహారావు, కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు, మిక్కిలినేని మంజుల, వీరారెడ్డి, లింగ శ్రీను, తిప్పిరెడ్డి వీరారెడ్డి, బోయిన సంగయ్య, కందుకూరి వెంకటనారాయణ, వంగూరి రవి, ఎస్సీ సెల్ కామేపల్లి మండల అధ్యక్షులు రాయబారపు కవిరాజు, కుక్కల గోపి, ధనియాకుల సంపత్, భూక్యా సిద్దు, భూక్యా గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్వాలాతోరణ వేడుకలు

## శివనామస్మరణతో మారుమ్రోగిన దేవాలయాలు

వైరా,నవంబర్08,(ప్రభాతవార్త):

కార్తీక పౌర్ణమి వేడుకలు వేళ భక్తజన జ్యోతి కాంతుల్లో ఆలయాలు మెరిసిపోయాయి. వైరా శ్రీరాజరాజేశ్వరి సమేత శ్రీరాజరాజేశ్వరి స్వామి



దేవాలయం, పాత శివాలయం, శ్రీకోదండ రామాలయం, షిరిడి సాయిబాబా మందిర, మహాలక్ష్మి అమ్మవారి దేవాలయం, వరసిద్ధి వినాయక మందిరం, శ్రీహరిహర అయ్యప్ప క్షేత్రాల్లో భక్తులతో కిటకిటలాడాయి. శివనామస్మరణతో మారుమ్రోగాయి. తెల్లవారుజామున 4గంటల నుండి భక్తులు కార్తీక స్నానాలు ఆచరించి ఆలయాల్లో ప్రత్యేక పూజలు, దీపారాధన కార్యక్రమాలు నిర్వహించారు. శివాలయాల్లో స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకర



ణలు, పలు ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. వత్తులు వెలిగించి తమ మొక్కుల ను తీర్చుకొని తీర్ధప్రసాదాలు అందుకున్నారు. అదేవిధంగా నాగుల చవితిని పురస్కరించుకొని పలువురు భక్తులు నాగేంద్రునికి పుట్టలో పాలు పోసి పూజలు తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. కార్తీకమాసం అంటేనే శివునికి ప్రత్యక పూజలు చేయడంతో పాటు ఉపవాస దీక్షలు చేస్తూ ముఖ్యంగా మహిళలు ప్రత్యేకంగా పూజ నిర్వహిస్తుంటారు. ఇక కార్తీక పౌర్ణమి మంగళవారం కావడంతో సోమవారం రోజున భక్తులు ఆలయాలకు చేరుకొని దీపాలను వెలిగించారు. పట్టణంలోని హరిహర క్షేత్రంలోని నిర్వహించిన సహస్ర దీపోత్సవం కార్యక్రమం ఆలయం భక్తజన సంద్రోహంతో నిండిపోయింది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దీపాల కాంతులతో ఆలయం ఎంతో శోభన సంతరించుకుంది. భక్తులు సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో అయ్యప్ప క్షేత్రంలో లక్ష వత్తులతో కోటి దీపోత్సవ దీపాలను వైభవంగా వెలిగించారు. ఆలయంలో దీపాల వెలుగులు అందరిని ఎంతగానో అలరించింది. సాయిబాబా దేవాలయం జ్వాలా తోరణం ఉత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తులు ఓం నమశ్శివాయ నామస్మరణంతో దేవాలయం మారుమ్రోగింది.



శివాలయంలో కార్తీకమాసం నెల రోజులపాటు విశేష అభిషేక హోమ కార్యక్రమాలు ఆకాశ దీపారాధన రుద్రాభిషేకాలు మహా లింగార్చన, శ్రీ రుద్ర సహిత చండీయాగం, లక్ష్మీ పత్రి పూజ, శివ పడిపూజ, భజన కార్యక్రమాలు ఉంటాయని భక్తులు గోత్రనామాలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటాయని శ్రీకేతముక్కల సురేష్‌కుమార్ శాస్త్రి తెలిపారు. మండలంలోని అనేక దేవాలయాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి కార్తీక పౌర్ణమి ఉపవాసాలు చేసి వత్తులు వెలిగించుకున్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించండి: మధు

కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 8

నిస్వార్ధంగా ప్రజాసేవలో మమేకమై అసువులు బాసిన తుమ్మలపల్లి హన మంతరావు, బిక్కు మియా, దారావత్ కస్నాల ఆశయాలకు అనుగుణంగా కార్యకర్తలు పనిచేయడంతోపాటు ప్రజా వ్యతిరేక విదానాలను అనుసరిస్తున్న ప్రభుత్వాలపై పోరాటానికి సిద్ధం కావాలని ఎన్డీ రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు పిలుపుని చ్చారు. మాదారంలో అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో ంగళవారం కోయిల శ్రీనివాస్ అధ్యక్షతన సంస్మరణ సభ నిర్వహిం చి,అమరులైన నాయకులకు నివాళులర్పించారు. బహిరంగ సభలో మధు మాట్లాడుతూ ఎంతోమంది నాయకులను బూటకపుఎన్‌కౌంటర్ా



రూపంలో రాక్షస నిర్బంధాన్ని ప్రయోగించి హతమార్చారన్నారు. పాలక ప్రభుత్వాలు కార్పోరేట్ వ్యవస్తలకు సానుకూలంగా వ్యవహరిస్తూ చదువుకున్న యువకులను నిరుద్యోగులుగా మార్చి వేసిందని ఆరోపించారు. 2022 నూతన అటవీ సంరక్షణ చట్టం పేరుతో కేంద్రం 40 కోట్ల మంది రైతాంగాన్ని దగా చేసిందన్నారు. 2006 అటవీ హక్కుల చట్టం 1 బై 70 యాక్టు పీసా చట్టాలను కార్పోరేట్ శక్తులకు అప్పగించేందుకు ప్రయతి స్తుందని ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజన గిరిజనేతర పేదలను ఖాళీ చేయించేందుకు పోడు సమస్యను సృష్టించారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగన్న, ఎం రాజేంద్రప్రసాద్, పి విప్లవకుమార్, కోలా లక్ష్మీనారాయణ, మండల కార్యదర్శి వై ప్రకాష్, బాదావత్ వీరు, వై జానకి, గడ్డం వెంకన్న, కావేటి నాగేశ్వరరావు, నున్నా నాగయ్య, నరేష్, సురేష్ కుర్రా శ్రీనివాసరావు, నరసింహారావు , కంచర్ల శ్రీనివాసరెడ్డి, అలెం చంద్రయ్య, సతీష్ పాల్గొన్నారు.

## వైరాలో ఘనంగా రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

వైరా,నవంబర్08,(ప్రభాతవార్త):

వైరా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రేస్ కమిటీ అధ్యక్షులు మల్కాజ్‌గిరి ఎంపి ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు వైరాలో ఘనంగా టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు ఆధ్వర్యంలో వైరాలోని స్థానిక కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా రేవంత్‌రెడ్డి జన్మదిన కేక్‌ను కట్ల రంగారావు కట్ చేసి కార్యకర్తలకు మిఠాయిలు పంచి పెట్టడం జరిగింది. అనంతరం కట్ల రంగారావు ప్రసంగిస్తూ రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలు అకుంఠిత దీక్షతో ఈ సంవత్సర కాలంలో పనిచేసి అటు దేశంలో, ఇటు రాష్ట్రంలో కాంగ్రేస్ పార్టీని అధికారంలో తీసుకొని రావాలని రేవంత్‌రెడ్డి ఆయురారోగ్య ఐశ్వర్యాలతో భద్రాచలం శ్రీరాముని సీతమ్మ వార్ల ఆశీస్సులతో నిండు నూరేళ్ళు జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు రేచర్ల నాగేశ్వరరావు, కట్ల నాగరాజు, కట్ల సంతోస్, రేచర్ల



పుల్లయ్య, పానెం భాస్కర్, గుత్తికొండ వీరబాబు, అబ్బూరి కాంతయ్య, కట్ల శ్రీకాంత్, కంభంపాటి సత్యనారాయణ, సొసైటీ డైరెక్టర్ గుడిమళ్ళ రత్తయ్య, యామాల భాస్కర్, వెంపటి రంగారావు, యామాల కిరణ్, గుత్తికొండ ప్రవీణ్, కొక్కరేణి లింగయ్య, జుంజునూరి నాగరాజు,అంబడిపూడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బసవరత్నం నేత్రదానం

వైరా,నవంబర్08,(ప్రభాతవార్త):

వైరా లయన్స్‌క్లబ్ వారి ఆధ్వరనయంలో నేత్రదానం చేయించారు. వైరా పట్టణంలో కొణతం బసవరత్నం మరణవార్త తెలుసుకొని వారి కుమారులను సంప్రదించి ఖమ్మం నేత్రనిధికి నేత్రాలను అందించారు. చనిపోయిన వారి నేత్రాలను దానం చేయించడం ద్వారా వారి మరణం అనంతరం కూడా మరొక ఇద్దరి ద్వారా వారి నేత్రాలు సజీవంగా ఉంటాయని వైరా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు అన్నారు.

ఈ కార్యక్రమంలో రీజన్ సెక్రటరీ పెనుగొండ ఉపేంద్రరావు, మిట్టపల్లి రాఘవరావు, కుమారులు శ్రీనివాసరావు, రాజారావు, రమేస్, బంధుమిత్రులు మొరిశెట్టి జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.






## నేడు రైతువేదికలు ప్రారంభం

కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 8



మండలంలో నూతనంగా నిర్మించిన 3 రైతువేదికలను బుధవారం ఎంపినామా నాగేశ్వరరావు, ఎంఎల్‌ఏ లావుడ్యా రాములు నాయక్, జిలా ్ల తెరాస అధ్యక్షులు , ఎంఎల్‌సి తాతా మధుసూధన్‌రావులు ప్రారంభించన న్నట్లు మండల రైతుబంధు కన్వీనర్ గుగు లోతు శ్రీనునాయక్ తెలిపారు. కారేపల్లిలో మంగళవారం మాట్లాడుతూ రొట్టమాకురేవు, అప్పాయిగూడెం, ఉసిరికాయలపల్లి గ్రామాలలో రైతువేదికల నిర్మాణం పూర్తయ్యాయన్నారు. ఎఇవోలను నియమించటంతోపాటు రైతులు సమీక్షిం చుకునే విధంగా ఈ వేదికలు ఏర్పాటు అయినట్లు చెప్పారు. ఆయా గ్రామాలలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఆయా రైతువేదికల వద్ద డైరక్టర్లతో పాటు ప్రజాప్రతి నిధులు హాజరుకావాలని కోరారుఈ సమావేశంలో సంత చైర్మన్ మల్లెల నాగేశ్వరరావు పాల్గొన్నారు.



## చక్కటి చేతిరాతతో ఉత్తమ ఫలితాలు

కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 8

విద్యార్ధులకు చేతివ్రాతలో శిక్షణ ఇచ్చేందుకు మంగళవారం కారేపల్లిలో గల కెజిబివిలో ఎన్‌ఆర్‌ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. విద్యార్దులు తాము చదివిన విద్యకు అదనంగా చేతివ్రత కుదిర్చి రాసే క్రమంలో పాటించాల్సిన నియమాలపై జిల్లా ఎన్‌ఆర్‌ఐ ఫౌండేషన్ ప్రతినిధి కె వీరాచారి శిక్షణ ఇచ్చారు. ప్రతి విద్యార్ది తాను ఏ విధంగా హ్యాండ్ రైటింగ్ ఉందో బ్లాక్‌బోర్డులో చూపిన క్రమంలో వాటికి సంబందించిన లోపాలను విద్యార్ధులకు తెలియజేసారు.విద్యార్దులు తాము నేర్చుకున్నది పేపర్‌పై రాసేటప్పుడు అక్షర దోషం ఉండకూడదని, ఉన్న అక్షరాలు స్పష్టంగా అర్దమయ్యేలా రాయాలన్నారు. అపుడే దిద్దేవారికి సులభ తరంగా ఉంటుందని ఉత్తమ ఫలితాలు సాధించేందుకు హ్యాండ రైటింగ్ ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నూర్జహాన్, సీతాకళ్యాణి, సంధ్యారాణి, కె మాధవి పాల్గొన్నారు.



## వినోద్‌కు నివాళులర్పించిన తెరాస నేతలు

కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 8

కారేపల్లి మండల పరిదిలోని గుంపెళ్లగూడెంకు చెందిన బానోతు వినోద్ విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందడంతో మంగళవారం మృతదేహాన్ని సందర్శించి మండల తెరాస నేతలు నివాళులర్పించారు. బాదిత కుటుంబానికి అండగా నిలుస్తామని ప్రభుత్వ పరంగా కుటుంబానికి తమ వంతు సహకారం అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తోటకూరి రాంబాబు, ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, మాజీ ఆత్మ కమిటి చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, సొసైటీ డైరక్టర్

## కల్లూరులో ఘనంగా రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

*కల్లూరు, నవంబర్ 08, ప్రభాతవార్త*

టీపీసీసీ అధికార ప్రతినిధి కోటూరి మానవతారాయ్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను కల్లూరులోని మానస హోటళ్లో మంగళవారం మాజీ ఎంపిటిసి సభ్యులు దామాల రాజు ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. దామాల మాట్లాడుతూ రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. రేవంత్‌రెడ్డి ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గునుకుల ఈశ్వర్, యరమల నర్సిరెడ్డి, ఎస్‌కె. జాన్‌పాషా, చల్లా ఆదినారాయణ, ఎస్‌కె. బాజి, శివ, టి. చుక్క, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# కస్తూరిభా గాంధీ విద్యాలయ సమస్యలపై పోరాటం

*మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త:*

జిల్లా వ్యాప్తంగా కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాల్లో నెలకొని ఉన్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కొరకు పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం అన్నారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ

కస్తూరిభా గాంధీ విద్యాలయాల్లో తరగతులను 8 నుంచి 12కు పెంచిన ప్రభుత్వం అందుకు తగిన సదుపాయాలు కల్పించడంలేదని సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా అతితక్కువ వేతనంతో ఉపాధ్యాయులను వెట్టిచాకిరి చేయిస్తున్నారని దుయ్యబట్టారు. వసతి గృహాల్లో విధులు నిర్వహిస్తున్న వార్డెన్‌లను నియమించాలని అనేక సమస్యల పరిష్కారం కోసం ఈనెల 15,16 తేదీల్లో ఆయా పాఠశాలల ముందు నిరసన వ్యక్తం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బల్లాష్టి రమేష్, రాచకొండ ఉపేందర్, ఎస్. విద్యాసాగర్, ఎ. గోవర్ధన్, వై. యాకయ్య, కోడెం శ్రీనివాస్, డి. మోహన్, జి. మురళి, కె. యుగేందర్, శ్రీనివాస్, నాగముణి తదితరులున్నారు.




## శ్రీఆంజనేయస్వామి వారి విగ్రహ ప్రతిష్టకు రూ. 30,016 విరాళం

*తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 8*

మండల పరిదిలోని కుర్నవల్లిలో గల శ్రీహరిహర సుత అయ్యప్ప స్వామి వారి దేవాలయంలో నూతనంగా ప్రతిష్టించనున్న శ్రీశ్రీశ్రీఅభయాంజనేయ స్వామివారి విగ్రహ ప్రతిష్టకు అదే గ్రామానికి చెందిన ఎక్కిరాల ప్రసాద్, వెంకట నర్సమ్మ జ్ఞాపకార్ధం వారి కుమారుడు ఎక్కిరాల బజారు-త్రివేణి దంపతులు రూ, 30015లు విరాళంగా అందజేసారు. ఈ మొత్తాన్ని అయ్యప్పస్వామి ఆలయ ధర్మకర్త అన్నం కోటారెడ్డి గురుస్వామికి అందజేసారు.

## స్నేహితుడి కుటుంబానికి రూ. 70 వేల ఆర్థిక సహాయం



*కల్లూరు, నవంబర్ 08, ప్రభాతవార్త*

మండల పరిధిలోని పెద్దకోరుకొండి గ్రామానికి చెందిన తాళ్ళూరి బాలకృష్ణ ఇటీవల గుండెపోటుతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న బాలకృష్ణ తోటి మిత్రులు 2005 గురులకు పాఠశాల ఏన్కూరుకు సంబంధించిన విద్యార్థులు అంతా కలిసి అనాథలైన బాలకృష్ణ కుటుంబానికి ఆదుకోవాలనే ఆలోచనతో కార్యాచరణ ప్రణాళిక అమలుచేసి మంగళవారం బాలకృష్ణ గృహానికి వెళ్ళి వారు సమకూర్చిన రూ. 70 వేల రూపాయలను బాలకృష్ణ భార్య, పిల్లలకు అందజేశారు. నా భర్త స్నేహితులు ఈ విధంగా కుటుంబాన్ని ఆదుకోవడం ఎంతో ధైర్యాన్ని ఇచ్చిందని బాలకృష్ణ భార్య వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్రులు ఖమ్మంపాటి రాజ, జి. సందీప్, అంజి, హుస్సేన్‌లతో పాటు ఇతర మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

*మహబూబాబాద్ అగ్రికల్చర్, , ప్రభాతవార్త:*

రానున్న రోజుల్లో రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడుతుందని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, వార్డు కౌన్సిలర్ పోతురాజు రాజు అన్నారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పీసీసీ అధ్యక్షులు మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యులు ఎనుముల రేవంత్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్‌కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో సోనియాగాంధీ నాయకత్వంలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే సహకారంతో రాహుల్‌గాంధీ భావి ప్రధాని అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జెన్నారెడ్డి మురళీధర్‌రెడ్డి, ప్రసాద్, మీసాల సురేష్, రాం చంద్రు తదితరులు న్నారు.

సుందర య్య నగర్‌లో...

జిల్లాకేం ద్రంలోని నందరయ్యనగర్, గుండ్లకుంట కాలనీల్లో పీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి గుగులోతు వెంకట్‌నాయక్ ఆధ్వర్యంలో నాయకులు కేక్‌కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మండలంలో వరి కోతలు ప్రారంభం



*కల్లూరు, నవంబర్ 08, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఖరీఫ్ కాలంలో వేసిన వరి పంట కోతలను రైతులు వరి కోతలను ప్రారంభించారు. మండల పరిధిలోని వానాకాలం వరి పంట కోతలు ప్రారంభించారు. ఖరీఫ్ కాలంలో 33700 ఎకరాల్లో రైతులు పంటను సాగు చేశారు. వానాకాలంలో వేసిన పంట పాయ్‌పూర్, బోడిమెల్ల, లింగాల, చంద్రుపట్ల, ముచ్చారం, కొర్లగూడెం, కల్లూరు తదితర ప్రాంతాల్లో వరి పంటను కోస్తున్నారు.

అదును చూసి అదనంగా ధరలు పెంచిన వరికోత మిషన్ ఏజెంట్లు...

వరి కోతలు అన్ని ఒకేసారి రావడంతో యంత్రాలకు గిరాకి పెరిగింది. దీంతో వరి కోత మిషన్ కమీషన్ ఏజెంట్లు మండల పరిధిలోని 31 గ్రామపంచాయితీల్లో వరి కోతలు ప్రారంభమైన దృష్ట్యా ధరలు పెంచారు. మన రాష్ట్రంతో పాటు కేరళ, మహారాష్ట్ర, తమిళనాడు, పంజాబ్ తదితర రాష్ట్రాల నుంచి ఒకేసారిగా వరి కోత యంత్రాలు 100కు పైగా వచ్చాయి. ఇదే అదునుగా భావించిన కమీషన్ ఏజెంట్లు ధరలు కూడా పెంచేశారు. ఎరువులు, మందులు, సాగు ఖర్చులు, బరువు భారం కావడం, ఆ పై కూలీల కొరతతో లబోదిబోమంటున్న రైతులు మసక మబ్బులు వేయడం ఆందోళన కలిగిస్తుండటంతో వరి కోత యంత్రాలను ఆశ్రయించక తప్పడం లేదు. డిసెంబర్ చివరికెల్లా వరి కోతలు పూర్తి కానున్నట్లు రైతులు తెలుపుతున్నారు.

## వ్యాపార రంగంలో రాణించాలి

*మరిపెడ, నవంబర్ 9, ప్రభాతవార్త:*

ప్రభుత్వ ఉద్యోగాల కొరకు యువత ఎదురుచూస్తూ తమ జీవితాలను, సమయాన్ని వృథా చేయకుండా సొంత వ్యాపారాలు నిర్వహించుకోని రాణించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ కేంద్రంలో నూతనంగా నిర్మించిన కూరగాయాల మార్కెట్‌లో డ్రా పద్ధతి ద్వారా దుకాణాలు కేటాయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఇతరులపై ఆధారపడకుండా స్వయం కృషితో ఎదగాలని ఆకాంక్షించారు. చిరు వ్యాపారస్తులు ప్రభుత్వం కల్పిస్తున్న రుణ సౌకర్యాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ గుగులోతు సింధూరకుమారి, వైస్ చైర్మన్ ఎం. బుచ్చిరెడ్డి, మున్సిపల్ కమీషనర్ సత్యనారాయణరెడ్డి, వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



## రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

*కురవి, నవంబర్ 08, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు ఎనముల రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులు నారాయణ రాజేందర్‌కుమార్, వద్దుల మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ తన దైవంగా భావిస్తూ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పెద్దదిక్కుగా వ్యవహరిస్తున్న రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంబటి వీరభద్రంగౌడ్, గొల్లపల్లి రజనీకాంత్, జనార్ధన్‌రెడ్డి, వీరభద్రం, వీరన్న, మోహన్‌రావు, శ్యామల శ్రీనివాస్, బాదె వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.



# పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెయింటర్లను ఆదుకోవాలి

## -యూనియన్ వ్యవస్థాపక సమావేశంలో వక్తలు



ఖమ్మం రూరల్, నవంబర్ 8 (ప్రభాతవార్త): పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెయింటర్లను ఆదుకోవాలని ఖమ్మం నగర గోల్డ్ కాంప్లెక్స్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం మంగళవారం జరిగింది. యూనియన్ స్థాపించి ఏడు వసంతాలు పూర్తి చేసుకొని ఎనిమిదవ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని జరిగిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ.. రోజురోజుకు ఆకాశానంటుతున్న ధరలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం పెయింటర్లను ఆదుకొని సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. రెక్కల కష్టం మీదనే ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు రుణ సదుపాయం, ఇండ్ల స్థలం, అర్హులైన వారికి ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలు మంజూరు చేయాలన్నారు. ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగ యువత సతమతమవుతుందని, కుటుంబాలను పోషించుకోవడానికి ప్రాణాలను సైతం అరచేతిలో పెట్టుకొని ఈ వృత్తిలో కాలం గడుపుతున్న పెయింటింగ్ వర్కర్లను రాజకీయాలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీలు సహకారం అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు గొడ్డుగొర్ల వెంకన్న, నెల్లూరి శ్రీను, సుజికి, వేర్పుల శ్రీనివాస్, పాలిష్, ప్రధాన కార్యదర్శి యర్రా వెంకన్న, ఖమ్మం టౌన్ తాపీ మేస్త్రీల సంఘం అధ్యక్షులు కుమ్మరికుంట్ల వెంకటనారాయణ, జాయింట్ సెక్రటరీ కె. మల్లికార్జునరావు, కోశాధికారి బి. వీరన్న, ఉపాధ్యక్షులు కంసాలి అంజి, మాజీ ప్రధాన కార్యదర్శి గడ్డం రాంబాబు, ఖమ్మం టౌన్ తాపీ మేస్త్రీల సంఘం ప్రధాన కార్యదర్శి అనిశెట్టి శంకరయ్య, టౌన్ బిల్డింగ్ వర్కర్స్ ప్రధాన కార్యదర్శి అమరబోయిన లింగయ్య, పెయింటింగ్ వర్కర్స్ నగర యూనియన్ అధ్యక్షులు దొడ్డా నరసింహారావు, ప్రధాన కార్యదర్శి బోయిన సైదులు, మేస్త్రీ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పంది వీరన్న, యూనియన్ ప్రధాన కార్యదర్శి రమా నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల పట్ల కేంద్ర ప్రభుత్వం నిరంకుశ ధోరణి విడనాడాలి





తిరుమలాయపాలెం, ప్రభాతవార్త : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మికుల పట్ల నిరంకుశ ధోరణిని అవలంబిస్తూనత అడుగడుగునా మోసం చేస్తుందని సీఐటీయు జిల్లా నాయకులు తుమ్మా విష్ణువర్ధన్ మంగళవారం ఆరోపించారు. తిరుమలాయపాలెం మండలంలోని దమ్మాయిగూడెం గణేష్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన సీఐటీయు మండల మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ దేశంలో ఎంతో మంది కార్మికులు వివిధ శాఖల్లో పనిచేస్తూ శ్రమ దోపిడీకి గురౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా సమయపాలన లేకుండా కార్మికుల హక్కులను కాలరాస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడన్నారు. కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకుంటూ పాలక ప్రభుత్వాలు వారి జీవితాలను అంధకారంలోకి నెట్టివేస్తున్నారని విమర్శించారు. కార్మికుల ప్రానాలతో చెలగాటం ఆడుతున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు దేశంలోని కార్మికులంతా ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. సీఐటీయు మండల కన్వీనర్‌గా మరోసారి వషపొంగు వీరన్నను ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కళ్యాణం వెంకటేశ్వరరావు, ఎర్ర శ్రీకాంత్, సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, షేక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# పండుగ రోజు కూడా పస్తులే!



నెక్కొండ, నవంబర్ 8, ప్రభాతవార్త: నెక్కొండ మండల పరిధిలోని గ్రామపంచాయతీ కార్మికులకు గత నాలుగు నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయనీ వెంటనే చెల్లించాలని, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు భూక్య నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు నెలలుగా వేతనాలు లేకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మధ్యలో పండుగలు వచ్చిన కనీసం పండుగ చేసుకునే పరిస్థితి లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మల్టీ పర్పస్ వర్కర్స్ యొక్క బాధలు అంతా ఇంతా కాదు, ప్రభుత్వ విధానాలతో కార్మికులతో పాటు వారికి కూడా వెట్టి చాకిరి చేయి ంచుకుంటూ, వేతనాలు మాత్రం సక్రమంగా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీలో ఉన్న అన్ని రకాల పనులకు మమ్ముల్ని వాడుకుంటూ, గ్రామపంచాయతీలో ఉన్నటువంటి డబ్బులు మాత్రం తీయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులతో తమ కుటుంబాన్ని గడిపే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కార్మికులకు ఇవ్వాల్సిన వేతనాలను కూడా గ్రామపంచాయతీ ప్రజాప్రతినిధులు వాడుకొని కార్మికులకు మాత్రం మొండి చేయి చూపిస్తున్నారని, పండుగపూట రెండు జతల బట్టలు, సబ్బులు కూడా ఇవ్వాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ఈదునూరి సాయిలు, మండల ప్రధాన కార్యదర్శి చిలుకూరి వీరస్వామి, భాస్కర్, సింగం అయ్యమ్మ, సూరమ్మ, ఉపేంద్ర, సరూప, లక్ష్మి, పిట్టల రాజు తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ పోలీసులకు ఫిర్యాదు

చెన్నారావుపేట, నవంబర్ 8, ప్రభాతవార్త: రైతులను మోసం చేసిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ పలువురు బాధితులు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. మండలంలోని ఎల్లాయిగూడెం, పదహారుచింతల్‌తండా, చెరువుకొమ్ముతండా, బోడమాణిక్యతండా గ్రామాలకు చెందిన పలువురు గిరిజన రైతులు ఖరీఫ్ ప్రారంభంలో వరి పంటలు సాగు చేశారు. వరంగల్‌లోని శ్రీగణపతి సీడ్స్, కాపర్ ఫెస్టిసైడ్ షాపుల నుండి రాజాగోల్డ్ వరివిత్తనాలు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. సుమారు 45మంది రైతులు ఈ వరి విత్తనాలు కొనుగోలు చేసి 118ఎకరాలలో సాగు చేశామన్నారు. అట్టి విత్తనాల మూలంగా ఆశించిన దిగుబడి లేక తాము తీవ్రంగా నష్టపోయామని రైతులు పేర్కొన్నారు. నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పిన నిర్వాహకులు మరోసారి మోసం చేశారన్నారు. ఈ మేరకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు ఎస్ఐ తోట మహేందర్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో బోడ రవినాయక్, సాన్యనాయక్, దాంజ్య, నరేష్, మోహన్, బాబు, రవి, రమేష్ తదితరులు ఉన్నారు.




## రాహుల్‌గాంధీతో కల్సి నడవడం అదృష్టం:అంజనీ



నేలకొండపల్లి, నవంబర్ 8 (ప్రభాతవార్త): ఏఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర తెలంగాణ రాష్ట్రంలో 12 రోజుల పాటు సాగింది. ఈ యాత్రలో నేలకొండపల్లికి చెందిన యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ రాహుల్‌గాంధీతో కల్సి 375 కిలోమీటర్లు నడిచారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ మాట్లాడుతూ సిఎల్పీ లీడర్ మల్లు భట్టివిక్రమార్క ఆదేశానుసారం ఏఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీతో కల్సి నడవడం అదృష్టంగా భావిస్తున్నాని చెప్పారు. భారత్ జోడో యాత్రలో పాల్గొనేందుకు సహకరించిన డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాదు, జిల్లా కాంగ్రెస్ నాయకుడు రాయల నాగేశ్వరరావుకు ఆయన తన కృతజ్ఞతలు తెలిపారు.

## ఆరోగ్యానికి శుద్ది చేసిన నీరు అవసరం



తిరుమలాయపాలెం, నవంబర్ 8, ప్రభాతవార్త : ప్రతి మనిషి జీవితం ఆరోగ్యంగా ఉండేందుకు శుద్ది చేసి నీరు ఎంత అవసరమని దమ్మాయిగూడెం సర్పంచ్ ఆలస్యం నాగేశ్వరరావు మంగళవారం పేర్కొన్నారు. దమ్మాయిగూడెం బీరోలు గ్రామంలో బాల వికాష్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను గ్రామ పంచాయితీల సహకారంతో నిర్మించి దమ్మాయిగూడెం సర్పంచ్ ఆలస్యం నాగేశ్వరరావు ప్రారంభించి గ్రామ ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు బాల వికాస స్వచ్ఛంద సంసనద గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసినందుకు ఎంతో సంతోషదాయకంగా ఉందని నా వంతు సహాయంగా ప్లాంటుకు రూ. 50వేలు విరాళంగా అందించానన్నారు. గ్రామంలోని కొంత మంది విరాళాలు అందించినందుకు వారికి కూడా అభినందనలు తెలిపారు. గ్రామ ప్రజలు ఈ ప్లాంట్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమసనత నిర్వాహకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వేకువజాము కార్తీక దీపోత్సవం



నల్లబెల్లి, నవంబర్ 8, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని సీతారామచంద్రస్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం వేకువ జామున ఘనంగా కార్తీక దీపోత్సవం నిర్వహించారు. మంగళవారం సాయంత్రం చంద్ర గహణం సందర్భంగా దేవాలయాన్ని మూసివేయడం జరుగుతుందని వీరిని దృష్టిలో ఉంచుకొని వేకువ జాము సమయంలోనే భక్తులు దీపోత్సవానికి అధిక సంఖ్యలో హాజరై శివలింగార్చన జరిపినట్లు దేవాలయ ధర్మకర్త పూజారులు కొండా లక్ష్మణస్వామి, కొండా కృష్ణస్వామి పేర్కొన్నారు. అనంతరం దీపోత్సవ కార్యక్రమం, రుద్రాభిషేకం సీతారామచంద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉదయం 9గంటల లోపే దేవాలయాన్ని గ్రహణ కాలం అనంతరం మూసి వేస్తామని తెలిపారుజ

# ధాన్యం కొనరు..ఎమ్మెల్యేలను కొంటారు

**-ధాన్య భాండాగారంగా తెలంగాణ**
**-కొనుగోళ్లకు పకడ్బందీ చర్యలు**
**-మిల్లర్లతో రైతులకు ఇబ్బందులు వద్దు**
**-ఉమ్మడి జిల్లాలో 380 కేంద్రాలు**
**-రవాణా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**




**రఘునాథపాలెం, నవంబర్ 8 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ధాన్యం కొనమని గొంతెత్తి మొత్తుకున్న ధర్నాలు, ఉద్యమాలు చేసి రైతుల సమస్యలను పలు దఫాలుగా విన్నవించినా బీజేపీ ప్రభుత్వానికి కనువిప్పు కలగలేదని వంద కోట్లు ఖర్చు పెట్టి ఎమ్మెల్యేలను కొనడానికి ప్రయత్నించిందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించిన మార్గదర్శకాలు, మిల్లర్లతో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. ధాన్య భాండాగారంగా తెలంగాణ ముందు వరుసలో ఉందని, దేశానికి దిక్సూచిగా నిలిచిన తరుణంలో అన్నదాతల మేలు కోసమే ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వం ఊరూరా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సుమారు 380 కేంద్రాలు ఈ నెల 10వ తేదీ నాటికి ప్రారంభం కానున్నట్లు వెల్లడించారు. ధాన్యం సేకరణ ఏర్పాట్లపై మంత్రి ఇప్పటికే అధికార యంత్రాంగానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరిస్తూ పారదర్శకంగా కొనుగోళ్ల చేపట్టాలని ఆదేశించారు.

కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగులు, టార్పాలిన్‌లు సిద్ధంగా ఉంచుతూ కనీస సౌకర్యాలు, నిర్ణీత ప్రమాణాలు పాటిస్తూ మద్దతు ధర పొందాలని సూచించారు.

కొనుగోలు కేంద్రాల్లో రైతులు పంటలను అమ్ముకున్న తరువాత మిల్లర్లతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ధాన్యం మిల్లులకు వెళ్లిన తరువాత ఎలాంటి కోతలు ఉండవద్దని, ఇలాంటి సంఘటనలు తన దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన రెండు రోజుల వ్యవధిలోనే డబ్బులు జమ చేస్తామని, ఎఫ్‌సిఐ నుంచి రావాల్సిన డబ్బులు రాకున్నా రాష్ట్రం వరి ధాన్యం కొంటుందని, గతంలో ఎప్పుడు కూడా ఇంత పంట పండలేదన్నారు.



## పాక్షిక చంద్రగ్రహణం సందర్భంగా రామాలయం తలుపులు మూసివేత

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతా రామ చంద్రస్వామి వారి దేవస్థానం లో దేవస్థాన అదికారులు, అర్చకులు మంగళవారం పాక్షిక చంద్రగ్రహణం సందర్భంగా 7.30 నిమిషాలకు దేవస్థానం తలుపులను మూసివేశారు. తిరిగి సాయంత్రం గ్రహణం గడియలు పూర్తి అయిన తరువాత 7.30 గంటలకు దేవస్థాన తలుపులు తెరిచారు. తలుపులు తెరిచిన అనంతరం ఆలయంలో శుద్ధి సంప్రోక్షణ కార్యక్రమాలు పూర్తి అయిన తరువాత శ్రీస్వామి వారి దర్శనం పునఃప్రారంభించారు. బుధవారం తెల్లవారుజాము నుండి యధావిధిగా భక్తులకు దర్శన సౌకర్యాలు కల్పించనున్నారు.



## రోస్టర్ రిజిస్టర్ తనిఖీ

**కొత్తగూడెం, ప్రభాతవార్త :**

సింగరేణి కొత్తగూడెం ప్రధాన కార్యాలయంలో మంగళవారం పిఎం వింగ్ నందు ఎస్‌టీ కమిటీ చీఫ్ లైజన్ ఆఫీసర్ వి.కృష్ణయ్య ఆధ్వర్యంలో 8 మందితో కూడిన బృందం తనిఖీ నిర్వహించారు. గిరిజన ఉద్యోగులకు పదోన్నతులకు సంబంధించిన రూల్ ఆఫ్ రిజర్వేషన్ రోస్టర్ రిజిస్టర్లను సింగరేణి ప్రధాన కార్యాలయంలో తనిఖీ చేశారు. డిజిఎం(పర్సనల్) ఆర్‌సి అజయ్‌కుమార్ మాట్లాడుతూ.. సెంట్రల్ ఎస్‌టి కమిటీ చీఫ్ లైజన్ ఆఫీసర్ వి.కృష్ణయ్య బృందం తనిఖీపై సంతృప్తి వ్యక్తం చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఏ.భాస్కర్‌రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ డి.పంతుల, జనరల్ సెక్రటరి బి.నాగేశ్వరరావు, ఎస్‌టి లైజన్ ఆఫీసర్ కార్పొరేట్ కే.హాతీరామ్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ వెంకటరాం, సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

# కేటుగాళ్ళపై ఉక్కుపాదం



**-వరుస కార్డన్ సెర్చ్ ఆపరేషన్లు చేస్తున్న పోలీసులు**

**పాల్వంచక్రైం, ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీసులు వరుస కార్డన్ సర్చ్ ఆపరేషన్లు నిర్వహిస్తు న్నారు. అక్రమంగా దందాలకు పాల్పడే వాళ్ళ ని అదుపులోకి తీసుకుంటున్నారు. అనుమా నితులను అరెస్ట్ చేయటంతో పాటు, సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. జిల్లా ఎస్పీ వినీత్ ఆదేశాల మేరకు డిఎస్‌పి సత్యనారాయణ ఆధ్వర్యంలో కార్డన్ సర్చ్ నిర్వహిస్తున్నట్లు సిఐ నాగరాజు తెలిపారు. వనమా కాలనీ, హామాలీ కాలనీలో ద్విచక్ర వాహనాలు, ఆటోలు మొత్తంగా 250 వాహనాలను తనిఖీ చేశారు. దీనిలో 50 వాహనాలకు సంబంధిత పత్రాలు లేవని గుర్తించి అట్టి వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్డన్ సెర్చ్‌లో పట్టణ ఎస్ఐ నరేష్, ట్రాఫిక్ ఎస్ఐ నాగబిక్షంతో పాటు 60 మంది సిబ్బంది పాల్గొన్నారు.

## శేషగిరినగర్ సర్పంచ్ సాక్షిగా భూ కబ్జా

**-నిద్ర నటిస్తున్న అధికార యంత్రాంగం**
**-సర్పంచ్ అనుమతిస్తే కట్టుకుంటున్నామంటున్న కబ్జాదారులు**

**లక్ష్మీదేవీపల్లి, ప్రభాతవార్త :**



జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణాన్ని ఆనుకుని ఉన్న లక్ష్మీదేవిపల్లి మండల శేషగిరినగర్ పంచాయతీలో సర్పంచ్ సాక్షిగా నడిరోడ్డు పక్కన బీపీఎల్(దారిద్ర్య రేఖ దిగువ ఉన్న) భూమి కబ్జాకి గురవుతోంది. కొత్తగూడెం పట్టణ శివారులో గల శేషగిరినగర్ కాలనీ మొదటి లైన్లో సింగరేణి పంప్ హౌజ్ పక్కన స్థలాన్ని కొందరు అపరిచితులు కబ్జా చేశారు. ప్రస్తుతం అక్కడ కమర్షియల్ షటర్‌తో వ్యాపార సముదాయానికి నిర్మాణం జరుపుతున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్కడ జరుగుతున్న నిర్మాణ పనులకి స్థానిక సర్పంచ్ అనుమతిస్తే కట్టడం ప్రారంభించామని కబ్జాదారులు చెప్పడం కొసమెరుపుగా మారింది. ఎలాంటి పన్ను, ఇంటి నెంబర్ లేకుండానే 100 ఫీట్ల ప్రతిపాద వచ్చిన రోడ్డు పక్కన భూ కబ్జా చేసి, కమర్షియల్ కట్టడం నిర్మాణం చేయడం పట్ల సంబంధిత అధికారులు సైతం నోరు మెదపకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారుల ద్వారా నివేదిక పొందాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయమై ప్రభాతవార్త స్థానిక పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా ... మా పంచాయతీ నుండి ఎలాంటి అనుమతి తీసుకోలేదని తెలిపారు.

# ఇల్లెందు మున్సిపల్ వైస్ చైర్మన్ ఇంటిపై దాడి

**- అర్ధరాత్రి ఇంటిపై రాళ్లు రువ్విన దుండగులు**
**- ఇంటికి అమర్చిన అద్దాలు, గేటు ధ్వంసం**
**- పార్టీలోని కొందరు పెద్దల హస్తంతోనే దాడి అంటున్న వైస్ చైర్మన్**





**ఇల్లెందు, ప్రభాతవార్త :**

ఇల్లెందు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా ఇంటిపై సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు రాళ్లతో దాడి చేశారు. దుండగుల దాడిలో జానీపాషా ఇంటికి అమర్చిన అద్దాలు, కిటికీలు, గేటు ధ్వంసమయ్యాయి. ఇంటిపై రాళ్లు రువ్వి, భయానక వాతావరణం సృష్టించడంతో భయాందోళనకు గురైన వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు విచారణ చేపట్టారు. పోలీసులు వచ్చే లోపే రాళ్లదాడికి పాల్పడిన దుండగులు అక్కడి నుంచి ఉడాయించారు. అర్ధరాత్రి వేళ ఇంటి ముందు ఉన్న వీధిలైటును నిలిపివేసి ఇంటిపై రాళ్లు వేయడంతో కిటికీ అద్దాలు పగిలి ఇంట్లోకి అద్దాలు ముక్కలై పడిపోయాయి. ఇంటి గేటును కూడా ధ్వంసం చేసే ప్రయత్నం చేసినట్లు ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. ఈ పరిణామాలపై వైస్ చైర్మన్ సయ్యద్ జానీపాషా మాట్లాడుతూ తనపై కక్ష కట్టిన కొందరు దాడికి యత్నిస్తున్నారని గత కొంత కాలంగా సమ్మయ్య, రాజు, రామ్‌లాల్ అనే వ్యక్తులు తాను ఎక్కడికి వెళ్లినా రెక్కీ నిర్వహిస్తున్నారన్న సమాచారం ఉందని తెలిపారు. వారితో తనకు ప్రాణహానీ ఉందని ఆయన అంటున్నారు. తెలంగాణ ఉద్యమం నుంచి తాను ఉద్యమకారునిగా ఉంటూ 130 కేసుల్లో ఉన్నానని సాధారణ స్థాయి నుంచి రాజకీయంగా ఎదుగుతున్న తనపై తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీలోని కొందరు నాయకుల ప్రోత్సాహంతో హతమార్చే ప్రయత్నాలు జరగుతున్నాయని ఆరోపించారు. సోమవారం ఉదయం వైస్ చైర్మన్‌కు చెందిందిగా భావిస్తున్న మామిడి తోటలో 120కి పైగా మామిడి చెట్లను నరికి వేయగా, కొన్ని గంటలు తిరగక ముందే ఆయన ఇంటిపై దాడి జరగడం ఇల్లెందు పట్టణంలో చర్చనీయాంశమైంది. దాడికి పాల్పడిన దుండగుల్ని తక్షణమే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకొని తనకు రక్షణ కల్పించాలని ఆయన కోరుతున్నారు. ఈ దాడుల వెనక రాజకీయ నేపథ్యం దాగి ఉందని, రాజకీయ వైరంతో భూవివాదాలను సాకు చూపి దాడులు చేస్తున్నారని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు.

